# క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
14-10-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 204

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# 125 ఏళ్ల నిరీక్షణ తర్వాత!



## తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర భూ సర్వే

ఏడాదిన్నర కాలంలో పూర్తి చేయాలన్నది లక్ష్యం

అంగుళం భూమికి కూడా వివాదం

తలెత్తకుండా పరిష్కార మార్గం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** రాబోయే ఒకటిన్నర సంవత్సరాలలో ఈ బృహత్తర ప్రాజెక్టును పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ కఠినమైన కాలపరిమితిని నిర్దేశించుకుంది. నవంబర్ చివరి నాటికి తొలి సర్వే పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసింది.

**ఎన్నో భూ వివాదాలు..:** తెలంగాణ వ్యాప్తంగా అనేక రకాల భూ వివాదాలు, భూ సమస్యలు నడుస్తున్నాయి. వాటికి చెక్ పెట్టేందుకు ఈ భూ సమగ్ర సర్వే ప్రాజెక్టును తెరపైకి తెచ్చింది తెలంగాణ ప్రభుత్వం. భవిష్యత్తులో రియల్ ఎస్టేట్ రంగానికి, సాధారణ గృహ కొనుగోలుదారులకు

- మిగతా 2వ పేజీలో

“ తెలంగాణలో సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సమగ్ర భూ సర్వే జరగనుంది. దశాబ్దాలుగా నలుగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దాదాపు 125 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత.. రాష్ట్రవ్యాప్తంగా సాగు భూములు, నివాస స్థలాలపై సమగ్ర సర్వే చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది.

# బిజెపికి పరీక్ష!

సవాల్ గా మారిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

నల్గొండ- వరంగల్- ఖమ్మం స్థానానికి దొరకని అభ్యర్థి

పోటీకి నేతల విముఖత

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు బిజెపికి ఇబ్బందికరంగా మారాయా? సరైన అభ్యర్థుల పార్టీకి లభించడం లేదా? పోటీ చేసేందుకు నేతలు విముఖత చూపుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. ప్రధానంగా నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల స్థానానికి బిజెపి అభ్యర్థి లేకుండా పోయారు.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు నేతలు జంకుతున్నారు. అగ్ర నేతలు సైతం బరిలో నిలిచేందుకు విముఖత చూపుతున్నారు. గతంలో టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేసిన వారు సైతం ఇప్పుడు సైలెంట్ అయిపోయారు. కానీ హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్ ఎమ్మెల్సీ స్థానం పై మాత్రం ఆసక్తి చూస్తున్నారు. ఈ స్థానంతో పోల్చితే నల్గొండ వరంగల్ ఖమ్మం సీటు విషయంలో మాత్రం వెనక్కి తగ్గుతున్నారు.

**కాంగ్రెస్ దూకుడు..**
అధికార కాంగ్రెస్ దూకుడు మీద ఉంది. ముందుగానే అభ్యర్థులను

మిగతా 3లో

# విజయవాడ మేయర్ గా వంగవీటి!



జనరల్ కు రిజర్వ్ కావడంతో కలిసి వచ్చే అంశం

జనసేనకు కేటాయించే అవకాశం

అదే జరిగితే రాధాకృష్ణ పార్టీ మారడం ఖాయం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రంగం సిద్ధం అవుతోంది. మున్సిపాలిటీలతోపాటు

- మిగతా 3వ పేజీలో



# రాహుల్ గాంధీ వింత ప్రకటనలు!

అప్పుడే అధికారులు రిపోర్ట్ చేస్తున్నారట

200 మంది ఉన్నతాధికారులు కాంగ్రెస్‌తో టచ్ లో ఉన్నారంటూ కామెంట్స్

తప్పు పడుతున్న రాజకీయ విశ్లేషకులు

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వింత ప్రకటనలు చేస్తున్నారు. ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా వింతగా ఉన్నాయి. ప్రధాని మోడీకి దిమ్మ తిరిగిపోయే నిజాలు తమ వద్ద ఉన్నాయని.. కేంద్ర ప్రభుత్వంలోని సీబీఐ, ఈ డి తో పాటు విదేశాంగ శాఖకు చెందిన దాదాపు 200 మంది ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీతో నిరంతరం టచ్ లో ఉంటున్నారంటూ వ్యాఖ్యానించారు. బాహటంగానే ఈ వ్యాఖ్యానాలు చేశారు. రాజకీయాల్లో పరిణీతి కలిగిన ఏ నేత కూడా ఇలాంటి

మిగతా 2లో

# తెలంగాణ ఆర్టీసీకి దసరా సందడి!

మూడు రోజుల్లోనే 1.40 కోట్ల మంది ప్రయాణాలు

మరో మూడు రోజులపాటు ప్రత్యేక బస్సులు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో దసరా సందడి నెలకొంది. బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. కేవలం మూడు రోజుల్లోనే 1.40 కోట్ల మంది



# రెవెన్యూ అవినీతి!

సింగిల్ డీలింగ్ కు రూ. 20 లక్షలు!

రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన

అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో, సర్వేయర్




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో ఏసీబీ దూకుడు పెంచింది. అవినీతి అధికారుల భరతం పడుతోంది.

మిగతా 2లో

# హరీష్ రావు మామకు రిలీఫ్!

సిద్దిపేట నియోజకవర్గంలో 3.22 ఎకరాల విషయంలో చర్యలు వద్దు

తెలంగాణ హైకోర్టు ఆదేశం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: కేసీఆర్ కుటుంబ సభ్యుల చుట్టూ పెద్ద ఎత్తున భూ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.



మిగతా 2లో



# వైసీపీలోకి దువ్వాడ!

రీఎంట్రీ కి గట్టి ప్రయత్నాలు

తాను జగన్ భక్తుడినని వ్యాఖ్య

ధర్మాన సోదరుల అనుమతి లేకుండా అసాధ్యం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** దువ్వాడ శ్రీనివాస్ ఒక సాధారణ ఎమ్మెల్సీ.. అయినా సరే తన వ్యక్తిగత వ్యవహారంతో సెలబ్రిటీగా మారిపోయారు. కుటుంబ, వైవాహిక జీవితంలో తలెత్తిన

మిగతా 2లో



# మూడు కార్పొరేషన్లపై వైసీపీ గురి!

కడప, కర్నూలు, తిరుపతి

తమ వేనంటున్న ఫ్యాన్ పార్టీ నాయకులు

రాయలసీమలో మెజారిటీ మున్సిపాలిటీలను సైతం కైవసం చేసుకుంటామని ధీమా



మిగతా 2,3లో

# ఆమ్రపాలి క్యాడర్‌పై ఉత్కంఠ.. హైకోర్టు తీర్పు రిజర్వ్

## తెలంగాణ క్యాడర్ కోసం ఆమ్రపాలి న్యాయపోరాటం

ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు

గతంలో క్యాట్ ఆదేశాలపై స్టే..

తుది తీర్పుపైనే అందరి దృష్టి

హైదరాబాద్, అక్టోబర్ 13: సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి ఏ రాష్ట్రంలో కొనసాగుతారు? ఆమె క్యాడర్ కేటాయింపుపై కొనసాగుతున్న వివాదానికి ఎప్పుడు తెరపడుతుంది?

# తెలంగాణ ఆర్టీసీకి దసరా సందడి!

ప్రయాణాలు చేశారు. మరో మూడు రోజులపాటు పండగ స్పెషల్ బస్సులను నడపనున్నారు. అయితే ఒక్కసారిగా పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను పెంచింది. బస్సుల నిర్వహణపై దృష్టి పెట్టింది. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా లభిస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యం పండుగ సమయంలోనూ కొనసాగుతోంది. అయితే ఏ బస్సు చూసిన జనాలతో కిటకిటలాడుతూ కనిపించడం విశేషం. పండుగ ప్రయాణాలకు ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందని ఆర్టీసీ వెల్లడించింది. ఎప్పటికప్పుడు ఈజీఎస్ ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**స్వస్థలాలకు వలస జీవులు..**

దసరా తో పాటు బతుకమ్మ పండుగ కావడంతో భాగ్యనగరం నుంచి ప్రజలు స్వస్థలాలకు వెళ్తున్నారు. దీంతో అన్ని రకాల బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఈ ఏడాది దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీజీఎస్ ఆర్టీసీ అదనపు బస్సుల సంఖ్యను పెంచింది.



గత ఏడాది పండుగ సమయంలో తొలి మూడు రోజుల్లో 922 అదనపు బస్సులు నడిపారు. అయితే ఈసారి గత ఏడాదితో పోల్చుకుంటే 495 బస్సులను అదనంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. మొత్తం 1417 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం విశేషం. పండుగకు ముందు సంతులకు వెళ్లే వారి సంఖ్య పెరగడంతో పాటు తిరుగు ప్రయాణ సమయంలోను రద్దీ ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రాకపోకలను గమనిస్తూ బస్సుల నిర్వహణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు సర్వీసులను నడిపేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

**ఉచిత ప్రయాణ పథకంతో..**

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. పండుగ సమయంలో మహిళల ఉచిత ప్రయాణానికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతోంది. ఈ పథకం ద్వారా దసరా రద్దీ సమయంలో రోజుకు సగటున రూ.13.73 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు టిజిఎస్ ఆర్టీసీ వెల్లడించింది. గత ఏడాది ఇదే సమయంలో రోజువారి సగటు ఆదా రూ.13.2 కోట్లుగా నమోదయింది. ఈ ఏడాది రికార్డు స్థాయిలో పెరగడం గమనించదగ్గ విషయం. పండగ తిరుగు ప్రయాణ సమయంలో సైతం ఈ ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ ముందస్తు రిజర్వేషన్లకు సైతం అవకాశం ఇచ్చింది. ఇందుకుగాను ప్రత్యేక కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసింది.

# వైసీపీలోకి దువ్వాడ!

వివాదంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. అయితే తిరిగి ఆ పార్టీలో చేరేందుకు ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. అయితే ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న వేళ వైసీపీలో రీఎంట్రీకి గట్టి ప్రయత్నం లో ఉన్నారు దువ్వాడ శ్రీనివాస్. తిరిగి తనను పార్టీలో చేర్చుకోవాలని వైసిపి పెద్దలను విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. తాజాగా మీడియా ముందుకు వచ్చి తాను జగన్మోహన్ రెడ్డికి భక్తుడిని అని చెప్పుకొచ్చారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతోనే రాజకీయంగా ఎదిగిన విషయాన్ని చెప్పుకొస్తున్నారు. తన సస్పెన్షన్కు ముమ్మాటికి జిల్లా వైసీపీ నాయకత్వమే కారణమని ఆరోపిస్తున్నారు. పార్టీలోకి తిరిగి వస్తానన్న సంకేతాలు పంపుతున్నారు.

**అంత సులువు కాదు..**

వైసీపీలో దువ్వాడ శ్రీనివాస్ చేరడం అంత ఈజీ కాదు. ఎందుకంటే ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో ధర్మాన సోదరుల హవా ఉంది. వారు వైసీపీలో కీలక స్థానాల్లో ఉన్నారు. వారిని కాదని జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. ఎందుకంటే దువ్వాడ శ్రీనివాస్ ధర్మాన సోదరులపై సంచలన ఆరోపణలు చేశారు. ఇప్పటికీ వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. వారిని ఓడిస్తానని శపథం కూడా చేశారు. వారి మధ్య స్పష్టమైన విభజన కూడా వచ్చింది. అందుకే ధర్మాన సోదరులు దువ్వాడ శ్రీనివాస్ విషయంలో అసలు సానుకూలంగా లేరు. పార్టీలో చేర్చుకుంటామంటే తమ దారి తాము చూసుకుంటామని హెచ్చరించే అవకాశం ఉంది. వాస్తవానికి దువ్వాడ శ్రీనివాస్ కంటే ధర్మాన సోదరుల బలం ఎక్కువ. పైగా దువ్వాడ శ్రీనివాస్ పై వివాదాస్పద ముద్ర ఉంది.

**ఆగ్రహంలో కాళింగులు..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కాళింగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం తగ్గిపోయింది. ధర్మాన సోదరుల మూలంగా కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి పార్టీకి దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చినట్టే వచ్చి మళ్లీ వెనక్కి వెళ్లిపోయారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విషయంలో కూడా అలానే జరిగింది. ఆయనను ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు నుంచి తొలగించారు. ఈ పరిణామం వెనుక ధర్మాన సోదరుల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు దువ్వాడ శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేశారు. దీని వెనుక కూడా ధర్మాన సోదరుల హస్తం ఉందన్న ఆరోపణలు దువ్వాడ శ్రీనివాస్ నుంచి నేరుగా వినిపించాయి. ఇలా కాళింగ సామాజిక వర్గం నేతలను ఒక పద్ధతి ప్రకారం బయటకు పంపించారన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో ఉంది. వైసీపీకి ఇది మైనస్ గా మారుతోంది. అందుకే దువ్వాడ శ్రీనివాసును తిరిగి వైసీపీలో చేర్చుకుంటారన్న ప్రచారం రోజురోజుకు పెరుగుతోంది. చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

## 125 ఏళ్ల నిరీక్షణ తర్వాత!



(మొదటి పేజీ తరువాయి)

అత్యంత కీలకమైన మలుపుగా మారనుంది. ఇప్పటివరకు రికార్డుల్లో తేడాలు, సరిహద్దుల వివాదాలు, నక్షలు లేకపోవడం వల్ల ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త సర్వే ద్వారా ప్రతి భూభాగానికి ఖచ్చితమైన డిజిటల్ కోఆర్డినేటర్లు, సరిహద్దుల నిర్ధారణ కాండడంతో.. ల్యాండ్ పార్సెల్సుకు సంబంధించి సంపూర్ణమైన టైటిల్ క్లారిటీ లభిస్తుంది. ఇది కొనుగోలుదారులకు కొండంత భరోసా ఇవ్వడమే కాకుండా.. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పారదర్శకతను పెంచనుంది.

**అత్యాధునికంగా..**

అత్యాధునికంగా సమగ్ర భూ సర్వే చేపట్టాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఆధునిక రోవర్లు, శాటిలైట్ మ్యాప్, అడ్వాన్స్ డిజిటల్ టెక్నాలజీ ఆధారంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా 14 మంది ఉన్నతాధికారులను నియమించడంతోపాటు సచివాలయంలో నిరంతర నిఘా కోసం ఒక డిజిటల్ డాష్ బోర్డును అందుబాటులోకి తెచ్చారు. సర్వే పేరుతో రైతులు లేదా భూ యజమానుల వద్ద పైసా లంచం డిమాండ్ చేసినా.. అక్రమాలకు పాల్పడిన కఠిన క్రిమినల్ చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.

**బలమైన సంకల్పంతో..**

తెలంగాణ సమాజంలో అసలు భూ వివాదం అన్నది లేకుండా చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. ఇది పూర్తయితే భవిష్యత్తులో ఒక్క అంగుళం భూమికి సంబంధించి కూడా వివాదాలు, సివిల్ కోర్టు కేసులకు తావు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. భూమి యాజమాన్య హక్కులపై స్పష్టత రావడంతో బ్యాంకు రుణాలు పొందడం, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సులభతరం కావడం, ప్రభుత్వ ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం కావడం వంటి అనేక సానుకూల మార్పులు రానున్నాయి. 125 సంవత్సరాల నాటి పాత వ్యవస్థకు స్వస్తి చెబుతూ... చేపడుతున్న ఈ డిజిటల్ ల్యాండ్ విప్లవంతో తెలంగాణ ల్యాండ్ డిస్ప్యూట్ ఫ్రీ రాష్ట్రంగా అవతరిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# రెవెన్యూ అవినీతి!

100 కోట్ల అవినీతి మార్కు దాటిన అధికారులు ఇప్పటివరకు పట్టుబడ్డారు. కానీ ఇప్పుడు సింగిల్ డీలింగ్లో లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేస్తున్న ఓ తహసిల్దార్ కార్యాలయ అధికారులు ఏసీబీకి చిక్కడం సంచలనంగా మారింది. రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బాధితుడు నుంచి 20 లక్షల రూపాయల మేర డబ్బులు వసూలు చేస్తున్న మండల సర్వేయర్ శ్రీనివాసులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

**ఓ భూ వివాదంలో..:** ఓ భూ వివాదానికి సంబంధించి బాధితుడు అబ్దుల్లాపూర్మెట్ రెవిన్యూ కార్యాలయానికి సంప్రదించాడు. కేవలం కాగితాలపై సంతకాలు పెట్టి.. సర్వే రిపోర్ట్ ఇవ్వడానికి ఏకంగా 20 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో.. బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించాడు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇచ్చిన సూచనలతో లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పట్టుబడిన తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, సర్వేయర్ శ్రీనివాసులతోపాటు వారి ఇళ్లలోనూ ఏసీబీ అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. అక్రమస్తులకు సంబంధించిన కీలక పత్రాలు, నగదును స్వాధీనం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అధికారిక నిబంధనలను తుంగలో తొక్కి.. విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్న నిందితులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లిలోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు.

**గతంలో సంచలన ఘటన..:** గతంలో ఇదే అబ్దుల్లాపూర్మెట్ తహసిల్దార్ కార్యాలయంలో అత్యంత భయానక ఘటన జరిగింది. 2019 నవంబర్లో ఓ భూ వివాదానికి సంబంధించి ఒక బాధితుడు అప్పట్లో విధులు నిర్వహిస్తున్న మహిళా తాసిల్దార్ విజయ రెడ్డి ఛాంబర్ లోకి వచ్చారు. పెట్రోల్ పోసుకొని సజీవ దహనం చేసుకున్నారు.

# ఆమ్రపాలి క్యాడర్‌పై ఉత్కంఠ..

# హైకోర్టు తీర్పు రిజర్వ్

ప్రస్తుతం ఈ అంశంపై ఉత్కంఠ నెలకొంది. తన క్యాడర్ విషయంలో దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణను పూర్తి చేసి, తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. న్యాయస్థానం తుది నిర్ణయం వెలువరించిన తర్వాతే ఈ వ్యవహారంపై స్పష్టత రానుంది.

**వివాదం ఎలా మొదలైంది?:** రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించింది. ఈ నిర్ణయాన్ని ఆమె సవాలు చేస్తూ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. పిటిషన్‌ను పరిశీలించిన క్యాట్.. ఏపీ క్యాడర్‌కు కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఆమెను తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని ఆదేశించింది.

**హైకోర్టులో మరో మలుపు:** క్యాట్ ఇచ్చిన ఆదేశాల అమలుకు తెలంగాణ హైకోర్టు గతంలో స్టే విధించింది. దీంతో ఆమ్రపాలిని తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలన్న ఆదేశాల అమలుకు తాత్కాలికంగా అడ్డంకి ఏర్పడింది. ఈ స్టే ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమె హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలను విన్నది. అనంతరం తీర్పును రిజర్వ్‌లో ఉంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో ఆమ్రపాలి క్యాడర్ కేటాయింపుపై తుది నిర్ణయం కోసం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.

# రాహుల్ గాంధీ వింత ప్రకటనలు!

వ్యాఖ్యలు చేయరు అన్నది బహిరంగ రహస్యం. దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడీలను కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు దుర్వినియోగం చేస్తోందని.. అధికారులు బిజెపి కనుసన్నల్లో నడుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గత కొన్ని సంవత్సరాలుగా గగ్గోలు పెడుతోంది. ఇప్పుడు అదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ దర్యాప్తు సంస్థల అధికారులు తమకు టచ్ లో ఉన్నారని చెప్పడం దేనికి సంకేతం?

**ఎలా సమర్థన?:** ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే అధికార యంత్రాంగం బీజేపీ మాట వింటే రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ గగ్గోలు పెట్టింది. ఇప్పుడు అదే బ్యూరోక్రాట్లు నిబంధనలకు విరుద్ధంగా విపక్ష నేతలకు ప్రభుత్వ అంతర్గత సమాచారాన్ని లీక్ చేస్తుంటే వారు నిజాయితీపరులు.. గొప్ప దేశభక్తులు అయిపోతారా అనే ప్రశ్న వస్తుంది. అధికారిక సర్వీసు రూల్స్ ను ఉల్లంఘిస్తూ ఒక రాజకీయ పార్టీతో చేతులు కలిపి.. సమాచార చౌర్యానికి పాల్పడే అధికారులను సమర్థించడం ద్వారా రాహుల్ గాంధీ వ్యవస్థలను మరింత భ్రష్టు పట్టిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులే తమతో టచ్ లో ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం ద్వారా ప్రభుత్వానికి కాకపోయినా.. కనీసం సర్వీసు నిబంధనల ప్రకారం నడుచుకునే అధికారులనైనా ఆయన అనుమానాల బోనులో పెట్టారు.

**స్థాయి తగ్గించుకొని :** రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థి. అందులో మరో మాటకు చావు లేదు. కానీ ఆయన మాటలు కోటలు దాటుతున్నాయి. చేస్తున్న వ్యాఖ్యలు నవ్వుల పాలు చేస్తున్నాయి. ఎంతమంది అధికారులు టచ్ లో ఉన్నారని చెప్పుకున్నా.. క్షేత్రస్థాయిలో ప్రజల నాడిని పట్టుకోలేనప్పుడు ఇలాంటి ప్రకటనల వల్ల కాంగ్రెస్ పార్టీకి వచ్చే ప్రత్యేక ప్రయోజనం లేదు. గత ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో తిరస్కరణకు గురైన ప్రతిసారి సంస్థలు కుప్పకూలిపోయాయి అంటూ నెపం వెయ్యడం.. తీరా ఎన్నికల ముగిసాక అదే సంస్థల అధికారులు తమ వెనుకే ఉన్నారని చెప్పుకోవడం రాహుల్ రాజకీయ అమాయకత్వానికి సాక్ష్యంగా కనిపిస్తోంది. చేసే ప్రకటనల విషయంలో రాహుల్ ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసుకుంటే మంచిది. లేకుంటే మాత్రం ప్రజల్లో మరింత అనుమానాలు పెంచడమే కాకుండా పలుచన కావడం ఖాయం.

# హరీష్ రావు మామకు రిలీఫ్!

**(మొదటి పేజీ తరువాయి)**

స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా అవినీతి బాంబు పేల్చారు. కెసిఆర్ కుటుంబ సభ్యులతో పాటు బంధువుల పేరుతో భారీగా భూములు కొల్లగొట్టారు అని ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో హరీష్ రావు మామ మాధవరావు హనుమంతురావు పేరు కూడా తెరపైకి వచ్చింది. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వేలికట్ట గ్రామంలోని ఆయనకు చెందిన 3.22 ఎకరాల భూమి విషయంలో ఆరోపణలు రావడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. రెబెన్యూ శాఖ శోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే ఆ అంశంపై తాజాగా హనుమంతురావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది ఆ భూమి విషయంలో ప్రభుత్వం ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని.. ఆయనను ఆ భూముల నుంచి ఖాళీ చేయించవద్దని హైకోర్టు ఆదేశించింది.

**కెసిఆర్ కుటుంబమే టార్గెట్..**

రేవంత్ సర్కార్ ప్రధానంగా కెసిఆర్ కుటుంబ సభ్యులపై ఉన్న భూ వివాదాలపై దృష్టి పెట్టింది. అందులో భాగంగా కొండపాక మండలం వేలికట్ట గ్రామంలో ఉన్న 3.22 ఎకరాల భూమిని అసైన్డ్ భూమిగా పేర్కొంటూ.. ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయిస్తూ రెవెన్యూ అధికారులు గత సెప్టెంబర్ 29న హనుమంతరావు నోటీసులు జారీ చేశారు. అయితే అధికారులు నిర్దేశిత నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. ఆ నోటీసును రద్దు చేయాలని కోరుతూ హనుమంతురావు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరుపున మాజీ అదనపు అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది రామచంద్రరావు వాదనలు వినిపించారు. రెవెన్యూ అధికారులు తమ క్లైంట్ కు సరైన వివరణ ఇచ్చుకునే అవకాశం ఇవ్వకుండానే భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

**బలమైన వాదనలు..**

హనుమంతరావు చాలా ఏళ్ల కిందటె మార్కెట్ ధర చెల్లించి సదరు భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇదే తరహా వ్యవహారాల్లో గతంలో హైకోర్టు ఇతర పిటీషనర్లకు ఇచ్చిన ఊరటనే.. తమ క్లైంట్ కు కూడా వర్తింపజేయాలని కోరారు. పిటిషనర్ తన వివరణ సమర్పించే వరకు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోమని ప్రభుత్వ లాయర్ హామీ ఇచ్చారు. నోటీసు నిలిపివేయడం వల్ల తదుపరి ప్రక్రియ స్తంభించి పోతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. నోటిస్ కు రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని హనుమంతురావును ఆదేశించారు. దసరా సెలవుల అనంతరం ఈ కేసు విచారణను వాయిదా వేసిన కోర్టు.. ఈ లోగా ప్రభుత్వం తన కౌంటర్ అఫిడవిట్ ను సమర్పించాలని స్పష్టం చేసింది.

# విశాఖ మేయర్ రేసులో తెరపైకి బాలయ్య చిన్నకుమార్తె తేజస్విని పేరు..



విశాఖపట్నం: విశాఖ నగరానికి తదుపరి మేయర్ ఎవరు కాబోతున్నారు? ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్న ప్రశ్న ఇదే. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల ఎంపికపై చర్చ మొదలైంది. ఈ క్రమంలో ప్రముఖ రాజకీయ కుటుంబాలకు చెందిన మహిళల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా టీడీపీ నుంచి నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని పేరు వినిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

**టీడీపీలో పలువురి పేర్లు**

విశాఖ మేయర్ అభ్యర్థిగా తేజస్విని పేరు ప్రచారంలోకి రావడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భార్య లావణ్య పేరు కూడా వినిపిస్తోంది. మాజీ కార్పొరేటర్ ముక్కా శ్రావణి, మరో ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె పేరు సైతం పరిశీలనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, ఈ పేర్లలో ఎవరికి అవకాశం దక్కుతుందనే దానిపై ఇంకా స్పష్టత లేదు. పార్టీ నాయకత్వం సామాజిక సమీకరణాలు, రాజకీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న పేర్లను అధికారిక అభ్యర్థులుగా భావించలేం.

**వైసీపీలోనూ పోటీ**

మేయర్ పదవిపై వైఎస్సార్‌సీపీలోనూ ఆసక్తి నెలకొంది. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ భార్య, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమెకు గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఉంది.ఇదే సమయంలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ భార్య హిమగౌరి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, అనకాపల్లి మాజీ ఎంపీ బీశెట్టి సత్యవతి పేర్లు కూడా చర్చలో ఉన్నాయి. పార్టీ నాయకత్వం ఎవరిని ఎంపిక చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

**విశాఖ చరిత్రలో మూడో మహిళా మేయర్**

విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో ఇప్పటివరకు ఇద్దరు మహిళలు మేయర్లుగా బాధ్యతలు చేపట్టారు.



# బిజెపికి పరీక్ష!



ఖరారు చేసింది. అటు గులాబీ పార్టీ సైతం సరైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. ఈ త్రిముఖ పోరులో నెగ్గుకు రావడం అంత ఈజీ కాదని బిజెపి నేతలు భావిస్తున్నారు. పైగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అనేసరికి ఖర్చుతో కూడుకున్న పని. అందుకే నేతలు వెనక్కి తగ్గుతున్నారు. క్షేత్రస్థాయిలో అనుకున్నంత బలం లేదు ఆ పార్టీకి. అందుకే నేతలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్ స్థానంలో పార్టీకి మంచి పట్టు ఉంది. అక్కడ నెగ్గుకు రాగలమన్న ఆశ ఉంది. అందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పోటీకి ఆసక్తి చూపిస్తున్నారు. కానీ వరంగల్- నల్గొండ- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం విషయంలో మాత్రం నేతలు అస్సలు ముందుకు రావడం లేదు. పార్టీకి ఇది ఇబ్బందికరమే.

**వరుసగా ఎన్నికల సవాల్..**

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో గెలిచి అధికారం చేపట్టాలన్నది బిజెపి ప్రణాళిక. కానీ రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ సీట్లతో పాటు ఖైరతాబాద్ ఎన్నిక ఆ పార్టీకి సవాల్. వాస్తవం చెప్పాలంటే ఇక్కడ గెలుపు మాట పక్కన పెడితే.. కనీసం బిజెపి ఉనికి చాటుకో గలదా అనేది ఒక ప్రశ్న. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండే సమయంలో పార్టీ చాలా దూకుడుగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఆ ఊపు కూడా కనిపించడం లేదు. స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ సొంత పార్టీ ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. సమన్వయంతో పని చేయాలని సూచించారు. కానీ ఇక్కడ సమన్వయం అనేది కనిపించడం లేదు. మరోవైపు గ్రేటర్ ఎన్నికలు సైతం ఎదుర్కోవాల్సి ఉంటుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ తో పాటు ఖైరతాబాద్ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వస్తేనే బిజెపికి అనుకూలం. లేకుంటే ప్రతికూలత తప్పదు.

## మహిళా కమిషన్ సభ్యురాలిగా స్వాతిరెడ్డి నియామకం

**ఏపీ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ**

**టీడీపీకి మద్దతుగా ఎన్నికల సమయంలో ప్రచారం**

**చంద్రబాబు, లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్వాతిరెడ్డి**

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్‌లో మరో నియామకం జరిగింది. తెలుగుదేశం పార్టీ మద్దతుదారు స్వాతిరెడ్డి (గౌతమి శ్వేత కోట)ను కమిషన్ సభ్యురాలిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసింది. గత ఎన్నికలకు ముందు టీడీపీకి అనుకూలంగా సోషల్ మీడియాలో స్వాతిరెడ్డి తన అభిప్రాయాలను ప్రచారం చేశారు. ఈ సమయంలో ఆమె ఆన్‌లైన్‌లో తీవ్ర విమర్శలు, ట్రోలింగ్‌ను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ పార్టీకి మద్దతుగా తన వాదనలను కొనసాగించారు.

**సోషల్ మీడియాలో కృతజ్ఞతలు**

మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం లభించడంపై స్వాతిరెడ్డి స్పందించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ తనను గుర్తించి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. లోకేశ్ చెప్పిన 'కార్యకర్తే అధినేత' అనే మాటలు నిజమయ్యాయని ఆమె తన పోస్టులో ప్రస్తావించారు. తెలుగుదేశం పార్టీ కోసం జీవితాంతం కష్టపడతానని ప్రకటించారు. స్వాతిరెడ్డి నియామకంతో టీడీపీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. అమరావతి నుంచి ప్రభుత్వం ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది.

## మూడు కార్పొరేషన్లపై వైసీపీ గురి!



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కు సంబంధించి సన్నాహాలు మొదలయ్యాయి. ఈ క్షణంలోనైనా షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో 100కు పైగా మున్సిపాలిటీలతో పాటు కార్పొరేషన్లకు రిజర్వేషన్లను ప్రకటించారు. అయితే ఈసారి మేయర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ కు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఏకపక్షంగా గెలుచుకుంటామని కూటమి చెబుతుండగా.. తాము సైతం సత్తా చాటుతామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తేల్చి చెబుతోంది. స్థానిక ఎన్నికల్లో గెలుపుతో 2024 అసెంబ్లీ ఎన్నికల ఓటమిని అధిగమించాలని భావిస్తోంది. అంతర్గతంగా పెద్ద కసరత్తు చేస్తోంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా గెలుపు అవకాశాలను విశ్లేషిస్తూ కార్యకర్తల నుంచి వివరాలు సేకరిస్తోంది.

**కూటమి కంటే మెరుగ్గా..**

రాష్ట్ర వ్యాప్తంగా 17 మున్సిపల్ కార్పొరేషన్ లు ఉన్నాయి. రాయలసీమకు సంబంధించి మూడు కార్పొరేషన్లను కైవసం చేసుకుంటామని వైసిపి ధీమా వ్యక్తం చేస్తోంది. దాదాపు ప్రతి చోట గట్టి పోటీ ఇస్తామని.. రాయలసీమలోని ఆ మూడు కార్పొరేషన్లను మాత్రం కూటమి కంటే మెరుగ్గా ఉన్నామని వైసిపి నేతలు చెబుతున్నారు. అంతేకాకుండా రాయలసీమలో మెజారిటీ మున్సిపాలిటీలను తామే కైవసం చేసుకుంటామని చెప్పుకొస్తున్నారు. రాయలసీమలో ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డి గ్రాఫ్ తగ్గలేదని చెబుతుండడం విశేషం. ప్రధానంగా కడప నగరపాలక సంస్థతో పాటు కర్నూలు, తిరుపతి కార్పొరేషన్లను సునాయాసంగా కైవసం చేసుకుంటామని వైసిపి నేతలు ధీమా వ్యక్తం చేస్తుండడం చూస్తుంటే.. రాజకీయంగాను ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ మూడు చోట్ల ఎమ్మెల్యేల పనితీరు, కూటమిలో అంతర్గత కలహాలు తమకు కలిసి వస్తాయని అంచనా వేస్తున్నారు.

**కూటమిలో విభేదాలు..**

కడప ఎమ్మెల్యేగా టిడిపికి చెందిన మాధవి రెడ్డి ఉన్నారు. ఆమెను సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నారు. పైగా ఇక్కడ ముస్లిం మైనారిటీ ఓట్లు తమకు కలిసి వస్తాయని చెబుతున్నారు. కర్నూలు తో పాటు తిరుపతిలో వైసీపీకి బలమైన కేడర్ ఉంది. కర్నూలులో సైతం మైనారిటీ ఓటు బ్యాంక్ అధికం. తమకు కలిసి వస్తుందన్న భావనతో వైసీపీలో ఉంది. కర్నూలు నగరం పరిధిలో ఉన్న కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా వైసీపీ నేత ఉన్నారు. దీంతో కర్నూలులో సైతం సునాయాసంగా గట్టెకుతామని భావిస్తున్నారు. తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి వంటి బలమైన నేత ఉండడం కలిసి వచ్చే అంశం. ఆ స్థాయి నేత కూటమికి ఇక్కడ లేరు. జనసేన ఎమ్మెల్యే ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రెండు సంవత్సరాలుగా టిడిపి ఇన్చార్జ్ పోస్ట్ కూడా ఖాళీగా ఉంది. ఇవన్నీ తమకు కలిసి వస్తాయని వైసీపీ అంచనా వేస్తోంది. చూడాలి ఈ విషయంలో వైసిపి ఎంతవరకు సక్సెస్ అవుతుందో.

## విజయవాడ మేయర్ గా వంగవీటి!

కార్పొరేషన్ లకు రిజర్వేషన్లు ప్రకటించారు. విజయవాడకు సంబంధించి జనరల్ కు రిజర్వ్ చేశారు. దీంతో వంగవీటి రాధాకృష్ణ మేయర్ అభ్యర్థిగా బరిలో దిగుతారన్న ప్రచారం మరింత ఊపందుకుంది. దాదాపు ఆరు నియోజకవర్గాల్లో విస్తరించి ఉంది విజయవాడ కార్పొరేషన్. మేయర్ పదవి అంటే క్యాబినెట్ హోదాతో కూడుకున్నది. నగరం మొత్తం పట్టు ఉంటుంది. మేయర్ పీఠంపై వంగవీటి రాధాకృష్ణ కూర్చోబెట్టి.. వచ్చే ఎన్నికల్లో మరోసారి పట్టు బిగించాలని కూటమి భావిస్తోంది. అయితే రాధాకృష్ణ టిడిపి నుంచి కాకుండా జనసేన నుంచి బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతోంది.

**ఆశావహులు అధికం..**

విజయవాడ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా చాలామంది ఆశావహులు ముందుకు వస్తున్నారు. దాదాపు పదిమంది వరకు బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నారు. చంద్రబాబుతో పాటు లోకేష్ ను కలిసి తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. ముఖ్యంగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తన కుమారుడుకు మేయర్ గా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. పలుమార్లు చంద్రబాబుతో పాటు లోకేష్ ను కలిశారు. ఆయన విషయంలో చంద్రబాబు సానుకూలంగా ఉన్నట్లు టాక్ నడిచింది. దేవినేని కుటుంబ సభ్యులు సైతం చాలామంది లోకేష్ ను కలిసి తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు.

**ఇంతవరకు దక్కని పదవి..**

వంగవీటి రాధాకృష్ణ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ఆయనకు రాజ్యసభ కానీ ఎమ్మెల్సీగా కానీ అవకాశం ఇస్తారని ప్రచారం నడుస్తూ వచ్చింది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆయన మేయర్ పదవి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన ఆయన 2004లో తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అటు తర్వాత ప్రజారాజ్యం.. అటు తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. కానీ ఎక్కడ విజయం దక్కలేదు. 2019 ఎన్నికల కు ముందు వైసీపీ నుంచి టిడిపిలోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో టిడిపి ఓడిపోయింది. కానీ అదే పార్టీలో కొనసాగుతూ వచ్చారు రాధాకృష్ణ. ఇప్పుడు మేయర్ పదవికి ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

**బలమైన అభ్యర్థి..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులో భాగంగా విజయవాడ సీటును జనసేన ఆశిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే ఆ పార్టీకి బలమైన అభ్యర్థి అవసరం. అందుకే వంగవీటి రాధాకృష్ణ టిడిపి నుంచి జనసేనలో చేరి మేయర్ అభ్యర్థిగా మారుతారన్న టాక్ ఉంది. గతంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో టిడిపి నుంచి జనసేనలో చేరిన చాలామంది చివరి నిమిషంలో టికెట్లు లభించాయి. ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలంటే టిడిపి నుంచి జనసేనలోకి కొంతమంది నేతలను రప్పించాలని చూస్తున్నారు. విజయవాడకు సంబంధించి వంగవీటి రాధాకృష్ణ సైతం సైకిల్ దిగి జనసేన గూటికి చేరుతారు అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. చూడాలి చివరకు ఏం జరుగుతుందో..

## జీవో 134 ఒక కుట్ర.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోపణలు!

**జీవో 134 రాజ్యాంగ విరుద్ధమన్న బీఆర్ఎస్ నేత**

**బీఆర్ఎస్ భూములనే లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపణ**

**అసెంబ్లీ చర్చపై ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రవీణ్ కుమార్**

**కాంగ్రెస్ నేతల భూములపైనా విచారణకు డిమాండ్**

**హైదరాబాద్, అక్టోబర్ 13:** భూవివాదాలపై తెలంగాణలో రాజకీయ విమర్శలు మరోసారి తెరపైకి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 134పై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఉత్తర్వుల వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని, ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించారు.

**రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘన జరిగిందా?**

జీవో 134 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధంగా ఉందని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనన్న ప్రాథమిక సూత్రానికి ఈ ఉత్తర్వులు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. జీవో పరిధిలోకి తీసుకొచ్చిన భూముల జాబితాలో బీఆర్ఎస్ నాయకులకు చెందిన భూములే ఉన్నాయని ఆయన



ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు ముందస్తు ప్రణాళికతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో జీవో అమలుపై రాజకీయంగా చర్చ మొదలైంది.

**అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదా?**

సెప్టెంబర్ 7న తమ పార్టీ నేతలను అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకున్నారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. చర్చలో పాల్గొనకుండా బీఆర్ఎస్ సభ్యులను అసాధారణ రీతిలో సస్పెండ్ చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమైనప్పటికీ, తమకు అవకాశం కల్పించలేదని పేర్కొన్నారు. జీవో 134పై అసెంబ్లీలో జరిగిన చర్చ కూడా ఏకపక్షంగా సాగిందని అభిప్రాయపడ్డారు.

**కాంగ్రెస్ నేతల భూములపైనా విచారణ జరపాలి**

భూవివాదాల పరిశీలనలో అందరికీ ఒకే విధమైన ప్రమాణాలు వర్తింపజేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా ఇతర కాంగ్రెస్ నేతలకు సంబంధించిన భూములపైనా విచారణ జరపాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూకు లేఖ రాసినట్లు వెల్లడించారు. జీవో 134పై ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, భూముల పరిశీలన ప్రక్రియలో రాజకీయ పక్షపాతం ఉండకూడదన్నది తన వాదనగా ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

## పండుగ ప్రయాణికులకు గమనిక.. 750కి పైగా ప్రత్యేక రైళ్లు

**అవసరాన్ని బట్టి రైళ్ల సంఖ్యను పెంచుతామని వెల్లడి**

**రైల్వే స్టేషన్లలో అదనపు టికెట్ కౌంటర్లు, సీసీ కెమెరాల నిఘా**

పండుగ సీజన్ దృష్ట్యా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. దసరా, దీపావళి పండుగల సందర్భంగా 750కి పైగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే మార్గాల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ఈ వివరాలను దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్ఓ శ్రీధర్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. ప్రయాణికుల అవసరాలు, రద్దీకి అనుగుణంగా రైళ్ల సంఖ్యను మరింత పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన వివరించారు. పండుగల వేళ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అదనపు టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల ద్వారా నిఘాను కట్టుదిట్టం చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ప్రత్యేక రైళ్లలో ప్రయాణించే వారు సాధారణ ఛార్జీల కంటే కొంత అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైళ్లలో మూడో వంతు మేర అదనపు ఛార్జీని వసూలు చేయనున్నట్లు రైల్వే శాఖ స్పష్టం చేసింది. పండుగలకు సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులు ఈ మార్పును గమనించి, అందుకు అనుగుణంగా తమ ప్రయాణాల ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## కరెంట్, నీళ్లు లేవు.. బుల్లెట్ ట్రైన్లు ఎందుకు? సబిత ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబర్ 13:** రైతులకు అవసరమైన విద్యుత్, సాగునీరు, తాగునీరు అందించడంపై దృష్టి పెట్టకుండా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఏమిటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్ మార్గం ఖరారు కాకముందే భూముల సేకరణ చేపట్టడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీశారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేశారు.

**రూట్ నిర్ణయించకుండానే భూసేకరణా?**

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, బుల్లెట్ ట్రైన్ మార్గం ఇంకా ఖరారు కాలేదని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. అలాంటప్పుడు బహదూర్‌గూడలో పోలీసుల బందోబస్తు మధ్య రైతుల భూములను ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో వేలాది ఎకరాల భూసేకరణ జరుగుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూముల సేకరణకు ఇంత ప్రాధాన్యం ఇవ్వడం వెనుక కారణమేంటని ఆమె ప్రశ్నించారు. భూసేకరణ విషయంలో రైతుల అభిప్రాయాలను, వారి ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం రైతులను పంటలు వేయవద్దని సూచించే పరిస్థితి వచ్చిందని సబిత విమర్శించారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# బడంగ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా పవన్ కుమార్ పటేల్ నియామకం

**పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా : పవన్ కుమార్ పటేల్**



మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా పవన్ కుమార్ పటేల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ పటేల్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బడంగ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు, అలాగే బడంగ్‌పేట్, నాదెర్గుల్, బాలాపూర్ డివిజన్ల బీజేపీ నాయకులకు, జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, బీజేపీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, బడంగ్‌పేట్ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువవుతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉత్తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలి

**టీపీసీసీ అధికార ప్రతినిధి, అడహాక్ కమిటీ కన్వీనర్ డా. సత్యం శ్రీరంగం."**



**కూకట్ పల్లి, అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో కలకత్తా 2026 అక్టోబర్ 31వ తేదీ నుండి నవంబర్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సబ్ జూనియర్ త్రోబాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించేందుకు ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయడానికి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ ఎంపిక పోటీల ద్వారా ప్రతిభ ఆధారంగా 15 మంది బాలురు, 15 మంది బాలికలను ఎంపిక చేయడం జరిగింది అని అన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, అడహాక్ కమిటీ కన్వీనర్ డా. సత్యం శ్రీరంగం అధ్యక్షతన వారి కార్యాలయంలో ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అడహాక్ కమిటీ సభ్యులైన చిత్రా షెనాయ్, కృష్ణ రాజ్‌పుత్, భాస్కర్ రెడ్డి హాజరై సమావేశంలో చర్చించిన అనంతరం, క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

# దేశ రాజకీయాల్లో విద్యావంతుల పాత్ర ఎంతో కీలకం : నర్వ పవన్

**కూకట్ పల్లి, అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్ బి కాలనీ మలేషియన్ టౌన్‌షిప్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లలో అర్హులైన పట్టభద్రుల కోసం మంగళ వారం ప్రత్యేక ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బిజెపి నాయకులు నర్వ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ అపార్ట్ మెంట్ లలో ఉన్న అర్హులైన పట్టభద్రుల ఓటర్లు నుండి విశేష స్పందన లభించింది. పట్టభద్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్వ పవన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మార్పు రావాలంటే చురుకైన విద్యావంతుల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. యువత ముందుకు వచ్చి దేశ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించే శక్తి నేటి యువత లోనే ఉందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి సహకరించిన పట్టభద్రులకు, కమ్యూనిటీ సభ్యులకు ఆయన ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# అధికారుల నిర్వహణ లోపంతో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన కేపీహెచ్ బి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్

**పనిచేయని లిఫ్టులు.. ప్రజలకు తీవ్ర అసౌకర్యం**

**పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం**

**మద్యం బాబుల మందు సీసాలతో విసుగెత్తిపోయిన స్థానిక ప్రజలు**

**స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధుల పర్యవేక్షణ**

**సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ**





**కూకట్ పల్లి, అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రహదారిని దాటడానికి ఏర్పాటుచేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అధికారుల నిర్వహణ లోపించడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డలుగా మారుతున్నాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్ వద్ద పాదాచారులు రోడ్డు దాటేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్వహణ లోపించడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. పాదచారుల భద్రత కోసం ఏర్పాటు చేసిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ప్రస్తుతం ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా, ప్రమాదకరంగా మారడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పనిచేయని లిఫ్టులు**

రోడ్డు దాటలేని వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన లిఫ్ట్ చాలా కాలంగా నిరుపయోగంగా ఉందని, లిఫ్ట మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఇటు రోడ్డు దాటలేక, అటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నుండి వెళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇదే సమస్యను చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అపరిశుభ్రత, అసాంఘిక కార్యకలాపాలు**

ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మెట్లు ఎక్కి వెళ్దామంటే అక్కడ తీవ్ర అపరిశుభ్రత రాజ్యమేలుతోంది. బ్రిడ్జి పరిసరాలలో చెత్త చెదరాలు పేరుకుపోవడంతో పాటు మందు బాబులు తాగిన మద్యం సీసాలు దర్శనం ఇస్తున్నాయి. బ్రిడ్జిపై లైటింగ్ సదుపాయం లేకపోవడంతో మహిళలు, విద్యార్థినులు చీకటి పడితే అటువైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. రాత్రి వేళల్లో గంజాయి, మద్యం సేవించే అసాంఘిక శక్తులకు ఈ బ్రిడ్జి స్థావరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురవుతున్న పాదాచారులు**

సాయంత్రం, రాత్రి వేళల్లో బస్సులు, క్యాబ్‌లలో అవతలి వైపు దిగిన మహిళలు, యువతులు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఉపయోగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జిపై భద్రత లేకపోవడం, చీకటిగా ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రద్దీగా ఉండే ప్రధాన రహదారిని దాటుతూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పరిస్థితిని పరిశీలించిన స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు**

మలేషియన్ టౌన్‌షిప్ రెయిన్ ట్రీ పార్క్ వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉండడంతో పాటు అక్కడ నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద నెలకొన్న సమస్య లను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని స్థానికలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రతినిధులు

నర్వ పవన్, తోట రమేష్,రేవతి,స్వర్ణ, గాయత్రి, వెంకటరమణ యాదవ్, తోట రాజశేఖర్, జగన్, స్వచ్ఛ భారత్ అభియాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్ లో తాగునీటి కోసం నూతనంగా చేపట్టిన పైపులైన్ పనులకు మంగళవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు పలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉండటం వలన రానున్న కాలంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్, తోక యాదగిరి, మనోజ్, మాయ కోటి ప్రభాకర్, బ్రహ్మయ్య, బి. ప్రభాకర్, కుమారస్వామి, సంతోష్, సత్తిరెడ్డి, విజయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజున జమ్మి మొక్క నాటిన తొలి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

**పర్యావరణ పరిరక్షణ, సనాతన సంప్రదాయాల పరిరక్షణపై ప్రశంసల జల్లు**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ సిరికొండ మధుసూదనాచారి మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా పవిత్రమైన జమ్మి మొక్కను నాటి పర్యావరణ స్పృహను చాటుకున్నారు.మంగళవారం ఆయన చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు మన సనాతన ధర్మ సంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రతిబింబిస్తోందని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'గుడికి గుడికి జమ్మి చెట్టు' బృహత్ కార్యక్రమంలో భాగస్వాములై, ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని నింపుతూ స్ఫూర్తిదాయకంగా నిలిచినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఆలయ ప్రాంగణంలో పవిత్ర జమ్మి వృక్షాలను సంరక్షించుకోవాలనే ఈ పిలుపు పట్ల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# పాలకుల నిర్లక్ష్యం పై త్వరలో పాత్రికేయుల పోరుబాట

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్)** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో మాట తప్పిన పాలకుల వైఖరిపై త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ చేపడతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ లోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు, టీజేయు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఏటీ రాజారావు, రాజశేఖర్ యాదవ్ లతో పాటు పలువురు స్థానిక జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. ఈ సందర్భంగా వీరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల విషయంలో ముఖ్యమంత్రి మాట తప్పారని, అక్రెడిటేషన్ కార్డుల పంపిణి వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైందని, జర్నలిస్టుల ఆరోగ్య సమస్య, సామాజిక భద్రతలను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బంది పడుతున్నారని, ఇంటి జాగల కోసం ఎదురు చూసి ఎంతోమంది జర్నలిస్టులు చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక అనేక చిన్న, మధ్యతరహా పత్రికలు, కేబుల్ ఛానళ్ళు మూతపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై త్వరలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ఉంటుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ కు జర్నలిస్టులంతా అండగా ఉండాలని, జిల్లాల్లో సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. సంగారెడ్డి జిల్లాలో త్వరలో నూతన నాయకత్వంలో మహాసభ జరుగుతుందని తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలి

**వెంకటాపూర్ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు ఒద్దుల మురళీ**

**టీజేఏములుగు జిల్లా అధ్యక్షుడు సతీష్ కి జర్నలిస్ట్ ల సన్మానం...**



**వెంకటాపూర్(రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 13:** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ములుగు జిల్లా అధ్యక్షులుగా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ యాదవ్ ఎన్నిక కావటం అభినందనీయమని వెంకటాపూర్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు ఓద్దుల మురళీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్ లో వెంకటాపూర్ జర్నలిస్టులు బేతి సతీష్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించటంతో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓద్దుల మురళీ మాట్లాడుతూ.. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులుగా వెంకటాపూర్ మండలానికి చెందిన బేతి సతీష్ యాదవ్ ఎన్నిక కావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. యూనియన్ నాయకుడిగా జర్నలిస్టుల సంక్షేమం కోసం సతీష్ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. సెమిస్టర్ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన వెంకటాపూర్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో వెంకటాపూర్ జర్నలిస్టులు బిక్షపతి, యోగి, రామకృష్ణ, విక్రమ్, రఫీ, సంపత్, సారంగం, వినిల్, రమేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ హైదరాబాద్ జపాన్ మియే యూనివర్సిటీ మధ్య కీలక ఒప్పందాలు

## సెమీకండక్టర్లు, డిజిటల్ సాంకేతికతలపై ప్రత్యేక దృష్టి

## విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి.. సంయుక్త పరిశోధనలకు ప్రాధాన్యం



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 13:** విద్య, పరిశోధన, సెమీకండక్టర్ రంగాల్లో భారత్--జపాన్ సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఐఐటీ హైదరాబాద్, జపాన్‌లోని మియే యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాలపై సెప్టెంబర్ 15న ఐఐటీ హైదరాబాద్‌లో సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా రెండు విద్యాసంస్థల మధ్య విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మార్పిడి, సంయుక్త పరిశోధనలు, ఉపన్యాసాలు, సదస్సులు, విద్యా కార్యక్రమాలకు అవకాశాలు ఏర్పడనున్నాయి. విద్యార్థులు పరస్పరం ఒకటి నుంచి రెండు విద్యా సెమిస్టర్ల వరకు మార్పిడి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలుంటుంది. ముఖ్యంగా సెమీకండక్టర్లు, డిజిటల్ సాంకేతికతలపై ఈ భాగస్వామ్యం ప్రత్యేక దృష్టి సారించనుంది. జపాన్‌లోని మియే ప్రాంతం సెమీకండక్టర్ పరిశ్రమకు కీలక కేంద్రంగా ఉండటంతో, అక్కడి పరిశ్రమలు, సంస్థలతో ఐఐటీ హైదరాబాద్ అనుసంధానం మరింత బలోపేతం కానుంది. తద్వారా నూతన సాంకేతికతల్లో పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి మార్గం సుగమం కానుంది. మియే యూనివర్సిటీ ప్రొఫెసర్ హిడెటో మియాకే మాట్లాడుతూ.. ఈ ఒప్పందాల ద్వారా విద్యార్థులు, యువ పరిశోధకులకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ పరిశ్రమతో విద్యా సంస్థల అనుసంధానం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ.. జపాన్‌తో విద్యా, సాంకేతిక సంబంధాలను బలోపేతం చేసేందుకు ఈ ఒప్పందాలు దోహదపడతాయని తెలిపారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేయడంతో పాటు, సంయుక్త పరిశోధనలకు కొత్త అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టోహో కోకి సంస్థ ప్రతినిధి తకుయా నిషిమురాతో పాటు ఐఐటీ హైదరాబాద్ డీన్ (అంతర్జాతీయ సంబంధాలు) ప్రొఫెసర్ తరుణ్ కె. పాండా, జపాన్ సహకార విభాగం ఫ్యాకల్టీ ఇన్‌చార్జి ప్రొఫెసర్ చంద్రశేఖర్ మురపాక, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ శివ్ గోవింద్ సింగ్ పాల్గొన్నారు. ఈ ఒప్పందాలు భారత్--జపాన్ మధ్య విద్యా, పరిశోధన, సాంకేతిక సహకారాన్ని విస్తరించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం కలిగిన యువతను తీర్చిదిద్దేందుకు దోహదపడనున్నాయి.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**అన్నపూర్ణదేవిగా దుర్గమ్మ.. ప్రత్యేక పూజలు..**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గామాతను అన్నపూర్ణదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొబ్బలి శివశంకర్‌రెడ్డి--శ్వేత దంపతులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అంతకుముందు ఆయన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు నిమ్మనగోటి శ్రీనివాస్, షబానా అజీమ్, నాయకులు కల్లూరి మల్లారెడ్డి, జిట్టా బొందయ్య, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, ఆగు అశోక్, బొల్లూరి సైదులు, చెరుకు బాలు, ఆవుల ఆనంద్ ,తోటకూరి అనిల్ రాగుల శివ ,రుద్రారపు కృష్ణ జమాన్ల చందు, పాల నవీన్ చేపూరు శ్రీనివాస్ ,మాసంపెల్లి వెంకన్న, రామగిరి జనార్ధన్ రావు రవీందర్ రావు, సుర్కంటి నర్సిరెడ్డి, కునూరు శంకర్, చింతపల్లి ప్రవీణ్, నరేష్, రిశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నకిలీ టికెట్ల కలకలం

**దుబాయ్ వెళ్లేందుకు వచ్చిన ముగ్గురు ప్రయాణికుల టికెట్లు నకిలీవిగా గుర్తింపు**

గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నకిలీ విమాన టికెట్ల వ్యవహారం కలకలం రేపింది. దుబాయ్ వెళ్లేందుకు విమానాశ్రయానికి వచ్చిన ముగ్గురు ప్రయాణికుల వద్ద ఉన్న టికెట్లు నకిలీవిగా తేలడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విమాన ప్రయాణానికి సంబంధించిన తనిఖీల సమయంలో ముగ్గురు ప్రయాణికుల టికెట్లపై అనుమానం రావడంతో అధికారులు పరిశీలించారు. ఈ క్రమంలో అవి నకిలీవని గుర్తించి ప్రయాణికులను అదుపులోకి తీసుకుని విచారించినట్లు సమాచారం. విచారణలో ఓ నమ్మకమైన ఏజెంట్ ద్వారా టికెట్లు పొందామని, అతడు తమను మోసం చేశాడని ప్రయాణికులు తెలిపినట్లు సమాచారం. ఈ ఘటనపై ఎయిర్‌పోర్టు పోలీసులు కేసు నమోదు చేసి, నకిలీ టికెట్లు అందించిన ఏజెంట్ ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. ఈ వ్యవహారం వెనుక మరెవరైనా ఉన్నారా, ప్రయాణికులకు టికెట్లు ఏ విధంగా అందించారు అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. విదేశాలకు వెళ్లే ప్రయాణికులు గుర్తింపు పొందిన ట్రావెల్ ఏజెన్సీల ద్వారా లేదా అధికారిక విమానయాన సంస్థల వెబ్‌సైట్లలోనే టికెట్లు బుక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


# కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉంటాం: చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

## బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ నేత సిజిఆర్ భరోసా

## మృతుల కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక సాయం అందజేత





**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 13:** కష్టసమయంలో నిరుపేద ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను ఆయన పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన కుమ్మరి మల్లేష్, దాచారం సహదేవ్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలిపారు. అలాగే ఇటీవల మృతి చెందిన పోతురాజు శ్రీను, మంగళ యాదయ్య, దండ్ల మమత కుటుంబాలను పరామర్శించి, బాధితులకు మనోధైర్యం కల్పించారు.

ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఆపద ఎదురైనా తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, కత్తుల రమేష్, పూడూరి యాదగిరి, నాగరాజు, సురేష్, ఎర్రోళ్ల శంకర్, రావుల మహేష్, హేమంత్‌రెడ్డి, ప్రభాకర్, అశోక్, రవి, దేవరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుండగులకు ఉరి శిక్ష వేయాలి గోలి కిష్టయ్య డిమాండ్





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షుడు గోలి కిష్టయ్య మాట్లాడుతూ మెదక్ లో నిన్న చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించి ఉరిశిక్ష వెయ్యాలి అని కోరారు ఇప్పటివరకు అరెస్టు చేయలేదు అదే విధంగా వారిని తక్షణమే పట్టుకొని ఉరిశిక్ష వేయాలని కొనియారాడు అదేవిధంగా రజకులపై జరుగుతున్న దాడులను కూడా ఖండించాలని వారు కోరారు చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం వారు పోరాటం చేశారు దొరల గడియలను బద్దలు కొట్టిన ఐలమ్మ ఆమె విగ్రహాన్ని ఇలా ధ్వంసం చేయడం చాలా బాధాకరమైన విషయం విగ్రహం ధ్వంసం చేసిన వారి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు తీసుకొని ఎడల తెలంగాణలో రజకులు ధర్నాలు రాస్తారోకోలు ర్యాలీలు నిర్వహిస్తామని మాట్లాడారు

# పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్‌కు ఘన సన్మానం

**దళిత రత్న అవార్డును అందజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 13: ఉమ్మడి మెదక్ జిల్లాలో సుదీర్ఘకాలం విశేష సేవలందించి పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎం. మల్లికార్జున్‌ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మల్లికార్జున్ ఉమ్మడి మెదక్ జిల్లాలో సుదీర్ఘకాలం పోలీసు శాఖకు విశేష సేవలందించారని, ఆయన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్రారం శంకర్ మాట్లాడుతూ.. పోలీసు వృత్తి ద్వారా విధి నిర్వహణతో పాటు సమాజానికి నిజాయితీగా సేవ చేసే అవకాశం ఉంటుందని, ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన మల్లికార్జున్ ఎందరికో ఆదర్శంగా నిలిచారని అన్నారు. పదవీ విరమణ అనేది వృత్తికే తప్ప జీవితానికి కాదని, జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని పేర్కొంటూ, మల్లికార్జున్ తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ ముఖ్య కార్యదర్శి గణేష్ భూపాల్ రావు, ప్రముఖ న్యాయవాది బయగళ్ల బల్వంత్, ఎస్సీ, ఎస్టీ జిల్లా టీచర్స్ అధ్యక్షుడు పెద్దపురం దుర్గయ్య, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రుల శోభలో రావిర్యాల శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ తల్లి..!

**అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తకోటికి దర్శనం**



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): శ్రీ దుర్గా శరన్నవరాత్రుల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడిండి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రతిరోజూ ఒక ప్రత్యేక అలంకరణలో అలంకరిస్తున్నారు. ఇందులో భాగంగా నవరాత్రుల 3వ రోజున అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నం పెట్టే తల్లిగా, ఆకలి తీర్చే అన్నపూర్ణాదేవిగా అలంకరించిన అమ్మవారిని చూసి భక్తులు పులకించిపోయారు. ప్రతి మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ కాగా, నవరాత్రుల సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తుల సంఖ్య రెట్టింపు అయింది. మంగళవారం కావడంతో తెల్లవారుజాము 3 గంటల నుండే భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. శ్రీ దుర్గాదేవి మాలలు ధరించిన భక్తులు, సాధారణ భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి, హైదరాబాద్ శివారు ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. రద్దీ కారణంగా అమ్మవారి దర్శనానికి దాదాపు 2 గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో, అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. తాగునీరు, ప్రసాదం, క్యూ లైన్ల నిర్వహణను దగ్గరుండి చూసుకున్నారు.

# అమీన్‌పూర్ ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## పెద్ద చెరువు శుభ్రత, వీధి దీపాల ఏర్పాటు, దోమల నివారణపై చర్యలకు డిమాండ్.. బిఆర్ఎస్ మహిళా నేత కాట సునీత డిమాండ్

**అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 13:** అమీన్‌పూర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్ అధికారులను కోరారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతరం, స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు పెద్ద చెరువులో నిమజ్జనానికి వస్తున్న నేపథ్యంలో చెరువు పరిసరాలను తక్షణమే శుభ్రం చేయాలని కాట సునీత కోరారు. పరిసరాల్లో అపరిశుభ్రత కారణంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిమజ్జనానికి అనువుగా చెరువును




తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చెరువు పరిసరాల్లో తగినన్ని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. చీకటి కారణంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడకుండా, ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అమీన్‌పూర్ పరిధిలోని పలు కాలనీల్లో దోమల నివారణకు ఫాగింగ్, మందుల పిచికారీ క్రమం తప్పకుండా చేపట్టాలని కోరారు. పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి, ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పండుగ సమయంలో మహిళలకు ఇబ్బందులు కలగకుండా చూడటంతో పాటు, ప్రజలకు మెరుగైన పారిశుధ్యం, భద్రత కల్పించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కాట సునీత కోరారు.




# చిట్యాలలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

## జాతీయ రహదారి పక్కన హోటల్‌లో పప్పు నిల్వలపై అనుమానాలు.. ల్యాబ్‌కు నమూనాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంతో పాటు జాతీయ రహదారి వెంట ఉన్న హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా జాతీయ రహదారి పక్కన ఉన్న ఫుడ్ 7 మిడ్డే ఫుడ్ ప్లాజాలో అధికారులు తనిఖీలు చేపట్టారు. హోటల్‌లో నిల్వ ఉంచిన పచ్చ పెసరపప్పులో పురుగులు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. పప్పు నాణ్యతపై అనుమానాలు వ్యక్తం కావడంతో అనుమానాస్పద నిల్వల నుంచి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించినట్లు తెలిసింది. ల్యాబ్ నివేదిక వచ్చిన తర్వాత పప్పు నాణ్యత, ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరోవైపు, ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల విషయం తెలుసుకున్న చిట్యాల పట్టణంలోని పలువురు చిన్న వ్యాపారులు తమ హోటళ్లు, బేకరీలను తాత్కాలికంగా మూసివేసినట్లు సమాచారం. అధికారుల తనిఖీల నేపథ్యంలో స్థానిక వ్యాపార వర్గాల్లో చర్చ నెలకొంది. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా అధికారులు తనిఖీలను కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు. ఆహార పదార్థాల నిల్వ, నాణ్యత, పరిశుభ్రత విషయంలో హోటల్ నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు.

# మినీ ట్యాంక్ బండి పై బతుకమ్మ పండుగ పనుల పరిశీలన



**మందమర్రి టౌన్ అక్టోబర్ 13 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణం పాత బస్టాండ్ ఏరియాలోని మినిట్యాంక్ బండ్ పై బతుకమ్మ పండగను పురస్కరించుకొని ప్రజల సౌకార్యార్థం పనుల ఏర్పాటు పై మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించి చేపట్టబోయే పనులను పరిశీలించినట్లు తెలిపారు. బతుకమ్మ పండగ సందర్భంగా ట్యాంక్ బండ్ పై సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమీషనర్ రాజలింగు ను కోరడం తో తక్షణమే వారు స్పందించి తగిన ఏర్పాట్లు చేస్థానని అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్, నోముల ఉపేందర్ గౌడ్, పైడిమల్ల నర్సింగ్, పుల్లూరి లక్ష్మణ్, గోగుల రాజయ్య, గుడ్ల రమేష్, మంకు రమేష్, నెరువట్ల శ్రీనివాస్, ఇసాక్, మహంత్ అర్జున్, ఎర్ర రాజు, జావిద్ ఖాన్, రాయభారపు కిరణ్, శషిధర్, షరీఫ్, యాకుబ్, ముడా రపు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.2.71 కోట్ల గంజాయి పట్టివేత

## గీజర్‌లో దాచిన 7.750 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి లగేజీలో గీజర్‌లో దాచిన 7.750 కిలోల గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. 2.71 కోట్లుగా అంచనా వేశారు. నిందితుడు గంజాయిని గీజర్‌లో 73 ప్యాకెట్లుగా దాచి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో ఈ విషయం వెలుగులోకి రావడంతో అధికారులు గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేశారు.



విదేశాల నుంచి హైడ్రోపోనిక్ గంజాయి అక్రమ రవాణా వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై డీఆర్ఎఫ్ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ స్మగ్లింగ్‌లో మరెవరైనా ప్రమేయం ఉందా, గంజాయిని ఎక్కడికి తరలించేందుకు ప్రయత్నించారనే కోణాల్లో విచారణ చేపడుతున్నారు.

# వికారాబాద్ నూతన జిల్లాగా ఏర్పాటుతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

## తెలంగాణ ఉద్యమ నాయకులు, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ నూతన జిల్లాగా ఏర్పాటుతో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని తెలంగాణ ఉద్యమ నాయకులు బిజెపి నాయకులు ముకుంద నాగేశ్వరరావు విమర్శించారు. నీళ్లు నిధులు నియామకాలు ఆత్మ గౌరవం కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మిగిలింది కన్నీళ్లే తొమ్మిదిన్నరేళ్ల టిఆర్ఎస్ పాలనలో నీళ్లు నిధులు సిరిసిల్ల, సిద్దిపేట గజ్వేల్ కు తరలించకపోతే వికారాబాద్ జిల్లా పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కొడంగల్ ప్రాంతానికి తరలించుకు పోతున్నాడని, GO no.317 వికారాబాద్ జిల్లా నిరుద్యోగులకు, యువతకు శాపంగా మారిందని అన్నారు. పార్టీలు మారి అధికారాన్ని అనుభవించిన జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించిన మాజీ మంత్రులు మహేందర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని పరిగి, వికారాబాద్, తాండూర్ లకు ఒరిగిందేమీ లేవని ఆయన విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదు, భవిష్యత్తులో వస్తాయన్న నమ్మకం కలగట్లేదని, పరిపాలనా సౌలభ్యం కొరకు పరిగిని రెవిన్యూ డివిజన్ గా నూతనంగా కంకల్, దిర్సంపల్లి-దాదాపూర్ మరికల్,



వెన్న చెడ్, తట్టేపల్లి వంటి నూతన మండలాలను ఏర్పాటు చేయలేదని అన్నారు. పరిగిలో 2015, 2022 లో శంకుస్థాపన చేసిన రైతు బజార్, మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ల భవనాలను పూర్తి చేయలేదని, పరిగిలో నూతన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయలేదు ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని కట్ట లేదని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన పరిగిలో పాలిటెక్నిక్ కళాశాల, తాండూరు కంది బోర్డు స్టోన్ క్రషింగ్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదని, తెరాస ప్రభుత్వంలో 2019వరకే పూర్తి కావాల్సిన టీఎస్పీఏ మన్నెగూడ జాతీయ రహదారి పనులు ఇప్పుడు జరుగుతున్నాయి, పూర్తి అయ్యేది ఎప్పుడోనని ఆయన ఎద్దేవ చేశారు. 2018లో ప్రారంభమైన లక్నాపూర్ ప్రాజెక్ట్ సుందరీకరణ పూడికతీత పనులు ఇప్పటికీ పూర్తికాలేదని, 1000 రోజులు పూర్తయిన కాంగ్రెస్ పాలనలో పేరు వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి వేలకోట్ల నిధులు కొడంగల్ కే ఖర్చు పెట్టడం, అందులో 10శాతం నిధులు కూడా పరిగి, తాండూర్, వికారాబాద్ లకు కేటాయించక పోవడం దురదృష్టకరమని, అభివృద్ధి ప్రజా సమస్యలపై అవగాహన లేని నాయకత్వమే అభివృద్ధికి శాపంగా మారిందని, అందుకే ప్రజలు రాబోవు ఎన్నికలలో భవిష్యత్తులో నూతన ఉద్యమ నాయకత్వాన్ని చట్టసభలకు పంపాలని ఆయన సూచించారు.

**ముకుంద నాగేశ్వర్**
**తెలంగాణ ఉద్యమనాయకులు**
**బీజేపీ-నాయకులు.**

# కిషన్‌గూడలో నాలుగు రోజులుగా నీటి సరఫరా బంద్

## స్టార్టర్ కాలిపోవడంతో 30 కుటుంబాలకు ఇబ్బందులు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిషన్‌గూడ (వార్డు నంబర్ 118)లో గత నాలుగు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని మున్సిపల్ వాటర్ బోర్ స్టార్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చివేయడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని స్థానికుడు కే. విష్ణుమూర్తి తెలిపారు. నీరు అందుబాటులో లేకపోవడంతో సుమారు 30 కుటుంబాలు తాగునీరు, వంట అవసరాలు, ఇతర నిత్యావసర పనుల కోసం



ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ అవసరాలకు నీరు దొరక్క స్థానికులు ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ సమస్యపై శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి, కాలిపోయిన వాటర్ బోర్ స్టార్టర్‌కు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని కే. విష్ణుమూర్తి విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని కాలనీవాసుల నీటి కష్టాలను తొలగించాలని కోరారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట

## పిఎసిఎస్ చైర్మన్ బొలుసని భీంరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్

### మండలంలోని రైతు వేదికలో రైతులకు వేరుశెనగ విత్తనాల ఉచిత పంపిణీ

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని రైతు వేదికలో పిఎసిఎస్ చైర్మన్ బొలుసని భీంరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అర్హులైన రైతులకు 100% సబ్సిడీపై వేరు శెనగ విత్తనాల ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపిట్ట వేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, కామన్ పల్లి గ్రామ సర్పంచ్ సత్యమ్మ వెంకటేష్, రాంపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల. తిరుపతయ్య, ఘనపూర్ గ్రామ సర్పంచ్ రవి నాయక్, కిష్టయ్య నాయక్, గణపురం శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్రామాలు ఇక పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి పోలీస్ పరిధి మార్పుపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, అక్టోబర్ 13: బిడిఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి బదిలీ అయిన వెలిమెల, ఘనాపూర్, పాటి, ఖర్దానూర్, సందుగూడెం, వేముకుంట గ్రామాల ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ల పరిధుల పునర్వ్యవస్థీకరణలో భాగంగా జరిగిన ఈ మార్పులపై స్థానికులకు వివరించి, పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. ఆర్‌సీ పురం డివిజన్ ఎసిపి ఆధ్వర్యంలో ఎస్ఐలు రాజు, ఆసిఫ్, ఇతర పోలీసు సిబ్బంది ఆయా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో ఏదైనా ఘటన జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించి సహాయం పొందాలని ప్రజలకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, పోలీస్ పరిధి మార్పులపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. పోలీసులకు, ప్రజలకు మధ్య సమన్వయాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎం. రవీందర్ పేర్కొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 14-10-2026


# పోచమ్మ ఆలయాల్లో ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు





## అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సింధు ఆదర్శ్‌రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 13: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారతీనగర్, రామచంద్రాపురం డివిజన్లలోని పోచమ్మ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మూడో రోజు ఉత్సవాల్లో అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భారతీనగర్ డివిజన్‌లోని ఓల్డ్ ఎంఐజి కాలనీలో ఉన్న పోచమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగమణి, మోహన్ గౌడ్, మహిళలు లత, జ్యోతి, అనిత, లక్ష్మి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ ముదిరాజ్, కుమార్, చిన్నా, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, రామచంద్రాపురం డివిజన్‌లోని రాయసముద్రం చెరువు సమీపంలోని పోచమ్మ ఆలయంలో జరిగిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సేవలందించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పరమేశ్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, మురళి, జానీ, కుమార్, అప్పల భాస్కర్ పాల్గొన్నారు.

# చెత్త బిన్లు లేకుంటే వ్యాపారాలు చేయొద్దు!

### జన్వాడ, మిర్జాగూడలో 'నో బిన్--నో ట్రేడ్'పై అవగాహన

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పరిసరాల పరిశుభ్రతను కాపాడటంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా వ్యాపారస్తుల్లో అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. కమిషనర్ ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్ పరిధిలోని 126వ వార్డులో జన్వాడ, మిర్జాగూడ గ్రామాల్లో మంగళవారం నో బిన్--నో ట్రేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారులు, వ్యాపార సంస్థల నిర్వాహకులకు తడి చెత్త, పొడి చెత్తతో పాటు హానికర వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ప్రతి వ్యాపార సంస్థలో తడి, పొడి చెత్త కోసం ప్రత్యేకంగా రెండు చెత్త బిన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెత్తను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడమే కాకుండా ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందించాలని వ్యాపారస్తులకు సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాదులని, పట్టణ పరిశుభ్రత కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, వ్యాపారస్తులు, ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా భావించాలని అధికారులు పేర్కొన్నారు. నో బిన్--నో ట్రేడ్ నిబంధనలను పాటిస్తూ పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నార్సింగి సర్కిల్ అధికారులు కోరారు.



# కూచిపూడి నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

### బాబుల్‌రెడ్డి నగర్‌లో నవదుర్గ ఉత్సవాల సందర్భంగా శాస్త్రీయ నృత్య ప్రదర్శన

### కళాకారులను అభినందించిన బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్‌లో బొడ్రాయి వద్ద శ్రీ నవదుర్గ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కూచిపూడి శాస్త్రీయ నృత్య ప్రదర్శన భక్తులను, స్థానికులను ఆకట్టుకుంది. అమృత కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అద్భుతమైన నృత్య ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన హావభావాలు, లయబద్ధమైన నృత్యరీతులు, కళా నైపుణ్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. దుర్గామాత ఉత్సవాల వేళ శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో ఆధ్యాత్మికతకు, కళలకు ప్రాధాన్యం లభించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు శాస్త్రీయ నృత్యాలు ప్రతీకలని పేర్కొన్నారు. కూచిపూడి వంటి ప్రాచీన కళారూపాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కళలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కళాకారులను ప్రోత్సహించడం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు మరింత గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అమృత కళాక్షేత్రం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో అమృత కళాక్షేత్రం అధ్యక్షుడు వంగ శ్రీనాథ్ బాబు గౌడ్, గురువర్యులు, కె. పావని, నరేష్ గౌడ్, శ్రీ నవదుర్గ ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో వైభవంగా ధనలక్ష్మి అమ్మవారి పూజలు

### శరన్నవరాత్రుల మూడో రోజు ప్రత్యేక అభిషేకం, అలంకరణ.. లక్ష కుంకుమార్చన



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ముచ్చింతల్‌లోని దివ్యసాకేత క్షేత్రం, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ధనలక్ష్మి అమ్మవారు భక్తులకు దివ్యమంగళ స్వరూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, సంప్రదాయ బద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. లోకకల్యాణం, సుఖసంతోషాలు, సకల శుభాలు, సిరిసంపదలు కలగాలని ప్రార్థించారు. ధనలక్ష్మి అమ్మవారి అనుగ్రహంతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారు రోజుకో రూపంలో దర్శనమిస్తుండటంతో దివ్యసాకేత క్షేత్రానికి భక్తులు తరలివస్తున్నారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణం భక్తి పారవశ్యంతో కళకళలాడుతోంది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్‌లోని ఓల్డ్ పోలీస్ స్టేషన్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు మామిడిపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కల్యాణ మహోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ప్రజలందరిపై శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవాలతో ఆలయ ప్రాంగణాలు భక్తి పారవశ్యంతో సందడిగా మారాయి.

# మైలార్‌దేవ్‌పల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### రూ.1.78 కోట్లతో సీసీ రోడ్లు.. రూ.67 లక్షలతో టీఎన్జీవోస్ పార్క్ అభివృద్ధి

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ (వార్డు నంబర్ 117)లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో అడుగు పడింది. డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో రూ.178.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు, రూ.67 లక్షలతో చేపట్టనున్న టీఎన్జీవోస్ పార్క్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ పనులతో కాలనీల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తగ్గనున్నాయి. సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే స్థానికులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, పార్క్ అభివృద్ధితో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, వాకింగ్ తదితర సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రహదారులు, పార్కులు వంటి ప్రజోపయోగ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, ఎస్సీ నరేందర్ గౌడ్, ఇంజినీరింగ్ అధికారులు, కాటేదాన్--మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నాయకులు ఎన్. ధనుంజయ, టీ. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, సోమ శ్రీనివాస్ గుప్తా, బుచ్చయ్య గుప్తా, అడికే అర్జున్, బొల్లా వెంకటేష్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, పెంట అనిల్, యాంజల మహేష్ రాజ్ నేత, ఉస్కెమూరి నిరంజన్ నేత, బాస శ్రీనివాస్ నేత, పులిజాల వివేకానంద నేత, బండారి యాదగిరి నేత, కోట పవన్ కుమార్ నేత, యాంజల శేఖర్ నేత, బోనకుర్తి రాము తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# మైబయ్య కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడి ఆర్థిక సాయం

### బాధిత కుటుంబానికి అండగా కొప్పుల శివకుమార్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రావణంపల్లి మైబయ్య కుటుంబాన్ని సుద్దపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్ పరామర్శించారు. అన్నెబోయినపల్లి గ్రామంలో మైబయ్య కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ రూ.3,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడుగా ఉండాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. మైబయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నెబోయినపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ముల జంగయ్య, ఇ. గణేష్, ఆర్. నర్సింహా, ముత్యాలు, పి. పోలే శేఖర్, సుద్దపల్లి మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య (చంటి బాబు), కొప్పుల శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అల్కాపూర్ జయశంకర్ పార్కులో అలాయ్-బలాయ్ వేడుకలు

### సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం.. సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు

### వీఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 24న నిర్వహణ

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజా సంక్షేమం, సామాజిక ఐక్యత లక్ష్యంగా నెక్నాంపూర్ డివిజన్ అల్కాపూర్ రోడ్ నంబర్ 30లోని ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో అలాయ్--బలాయ్ వేడుకలు నిర్వహించేందుకు మార్గం సుగమమైంది. వీఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24న శనివారం నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి మున్సిపల్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేయగా, కార్యక్రమాన్ని కొనసాగించేందుకు మౌఖికంగా అనుమతి సూచనలు ఇచ్చినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్‌లో ఉన్న జయశంకర్ పార్కు ప్రత్యేకతను సంతరించుకుంది. పార్కులో ఉపన్యాస వేదిక, ప్రేక్షకులు కూర్చునేందుకు అనువైన ఖాళీ ప్రదేశం ఉండటంతో పాటు దట్టమైన చెట్ల మధ్య వాకింగ్ ట్రాక్ ఉంది. బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్ కోర్టులతో క్రీడాకారులకు కూడా ఈ పార్కు ఉపయోగకరంగా ఉంది. గతంలో కృష్ణాష్టమి సందర్భంగా పార్కు గేటు ఎదురుగా ఉన్న వేదిక వద్ద



ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఉట్టి పండుగ నిర్వహించారు. ఈ నెల 24న ఉదయం ఉచిత పూజా సామగ్రితో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నారు. సాయంత్రం మహిళలు, పురుషులు, చిన్నారులను ఆకట్టుకునేలా మిక్కీ మౌస్ ప్రదర్శన, బెలూన్లతో జంతువుల ఆకారాల తయారీ, ఇంద్రజాల ప్రదర్శన, దాండియా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ట్రస్ట్ నిర్ణయించింది. వీటితో పాటు ఉచితంగా మొక్కజొన్న పొత్తులు, అల్పాహార సదుపాయాలు కల్పిస్తూ ప్రజలంతా ఒకచోట చేరి ఆనందంగా గడిపేలా అలాయ్--బలాయ్ వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమానికి అనుమతి కోరుతూ సెప్టెంబర్ 30న సంబంధిత అధికారులకు దరఖాస్తు సమర్పించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం ఈ విషయంపై డిప్యూటీ కమిషనర్‌ను కలిసి జ్ఞాపిక లేఖ అందజేసినట్లు వెల్లడించారు. ఆయన సూచన మేరకు పట్టణ కమ్యూనిటీ శాఖ అధికారులను కూడా కలవగా, కార్యక్రమాన్ని కొనసాగించేందుకు మౌఖికంగా సూచనలు అందినట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకరించిన అధికారులకు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి సానుకూల స్పందన లభించడంపై స్థానికులు, ట్రస్ట్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వినోదం, సామాజిక ఐక్యతకు ప్రాధాన్యం లభిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వివరాలను ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు, కోశాధికారి హరి హరనాథ్‌రెడ్డి, సభ్యురాలు నూకల మంజుల తదితరులు వెల్లడించారు.



## మార్కండేయ నగర్‌లో ఘనంగా శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి పూజలు

### అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మార్కండేయ నగర్‌లో శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, నవోదయ యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రెండవ రోజు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షలో ఉన్న సభ్యులు, మార్కండేయ నగర్ కాలనీ పెద్దలు, నవోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ దుర్గామాతను దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. పూజల అనంతరం అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు నిర్వాహక కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తుల రాకతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. పూజలో పాల్గొన్నవారు ఏరువా సత్యనారాయణ ఏర్వ సత్యనారాయణ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్, సత్య సాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ, కోట శ్యాం కుమార్, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్,మల్లేష్, భానుచందర్, ముశం నరేష్, నరేష్, బాలాజీ, మహేష్, సాయి,ఉమాకాంత్, నాని, వెంకటేష్,మహేష్,ఆకాష్, యశ్వంత్,హర్షిత్, రితీశ్,ధర్మ, సిద్ధి,ఐశ్వర్య, రాజ్యలక్ష్మి, శ్రీనిధి, దీక్షలో పాల్గొన్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు: ఎస్సై శోభన్ బాబు

### కొరటికల్‌లో అక్రమ ఇసుక తరలింపు,ఐదు ట్రాక్టర్లు సీజ్



మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను మంగళవారం పోలీసులు పట్టుకుని, పోలీస్‌స్టేషన్‌కు తరలించి, ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసు నమోదు చేశారు.నక్క యాదగిరి (38), తండ్రి బిక్షం, ట్రాక్టర్ నంబర్ టిఎస్ 05 యుబి 2419, ట్రాలీ నంబర్ టీఎస్ 05 యుబి 2420.ఎర్ల నరేష్ (30), తండ్రి ముత్తయ్య, ట్రాక్టర్ నంబర్ టీజీ 05 డి 4158, ట్రాలీ నంబర్ టీజీ 05 డియు 4846.అవుల నర్సింహ (35), తండ్రి రమేష్, ట్రాక్టర్ నంబర్ టిఎస్ 05 యు 6680, ట్రాలీ నంబర్ టిఎస్ 05 యు 6681.ఎర్ల రమేష్ (45), తండ్రి మరయ్య, ట్రాక్టర్ నంబర్ టిఎస్ 05 యుబి 1444, ట్రాలీ నంబర్ టీజీ 05 యుటి 7653.నక్క సత్యనారాయణ (35), తండ్రి బిక్షం, ట్రాక్టర్ నంబర్ ూా 05 యుబి 0605, ట్రాలీ నంబర్ టిఎస్ 05 యుబి 0606. గల నిందితులంతా నల్లగొండ మండలంలోని చెన్నగూడెం గ్రామ పరిధి దమ్మన్నగూడెం నివాసితులు అని ఎస్సై శోభన్ బాబు తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## క్రీడాకారుల ప్రోత్సాహమే లక్ష్యం.. రాంపూర్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

### దసరా సందర్భంగా రూ.10 వేలతో డే లైట్స్ ఏర్పాటు

### యువతకు అండగా నిలుస్తున్న సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి)** గ్రామాభివృద్ధితో పాటు క్రీడారంగానికి ప్రాధాన్యతనిస్తూ యువతను ప్రోత్సహించడమే లక్ష్యంగా రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దసరా పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద క్రీడాకారులకు ఉపయోగపడేలా సుమారు రూ.10 వేల విలువైన డే లైట్స్ ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలోని క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది యువకులు క్రీడలపై ఆసక్తి కనబరుస్తున్నారని, వారికి తగిన సౌకర్యాలు కల్పిస్తే తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని సర్పంచ్ అభిప్రాయపడ్డారు. క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో డే లైట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాదని, యువత అభివృద్ధికి, క్రీడాకారుల ప్రోత్సాహానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ గ్రామంలో క్రీడలకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని, యువత సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని సర్పంచ్ వట్టెల నిర్మల--శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు. క్రీడాకారులకు ఉపయోగపడేలా డే లైట్స్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామ యువత ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల--శ్రీశైలం యాదవ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, చెరువు జనరల్ సెక్రటరీ చిలుకం శేఖర్, యువ నాయకులు రమేష్, శేఖర్, చింటూ, మహేష్, టీ. శివ, బాలు, ఎం. శివ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో అంజి మాస్టర్.. భక్తులకు అన్నదానం

### దేవీ నవరాత్రుల సందర్భంగా లింగరెడ్డిపల్లిలో ఆధ్యాత్మిక సందడి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** దేవీ నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని వెల్దండ మండలం లింగరెడ్డిపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో దుర్గామాత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజి మాస్టర్ దుర్గామాత పూజలో పాల్గొని, భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దుర్గామాత ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజలు, అన్నదానంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో లింగరెడ్డిపల్లి సర్పంచ్ అన్వర్ పాషా, ఉపసర్పంచ్ లింగమయ్య, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలతో పాటు పోతేపల్లి గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు. భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.



## అన్నపూర్ణాదేవి అలంకరణలో దుర్గాభవాని అమ్మవారు

### భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** చారకొండ జూపల్లి గ్రామంలో దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాభవాని అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిభావాన్ని చాటుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

## ఫ్యూచర్ సిటీ పోలీసుల రోప్స్పెషల్ డ్రైవ్...!

### ట్రాఫిక్ కు అడ్డు తొలగింపు --- మొయినాబాద్ --- చేవెళ్ల రోడ్డులో ఆక్రమణలు ఖాళీ

### నిబంధనలు ఉల్లంఘించి రోడ్డును ఆక్రమించిన వారిపై కేసు నమోదు



**ఫ్యూచర్ సిటీ ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొయినాబాద్ పట్టణంలో రహదారి ఆక్రమణలు, ట్రాఫిక్ కు ఆటంకం కలిగిస్తున్న అడ్డంకులను తొలగించేందుకు పోలీసులు ప్రత్యేక =ూాజు (=వఎశీఝశ్రీ శీట ూఎర్‌తీబవ్‌ఱజవ ్రఝతీనెఱఅస్త్ర ఖఅఏ జుఅఎతీశీఝఎష్ట్రవత్‌ం) డ్రైవ్ నిర్వహించారు.చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. సతీష్ ఆధ్వర్యంలో, మొయినాబాద్ ఎస్ఐ సత్యనారాయణ, ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా ఈ డ్రైవ్ లో పాల్గొన్నారు.మొయినాబాద్ - చేవెళ్ల ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అక్రమ ఆక్రమణలను, ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన అడ్డంకులను జెసిబిల సాయంతో తొలగించారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లను ఆక్రమించిన వారిపై సెక్షన్ 39(ఎ) కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.రోడ్లపై ఆక్రమణలు చేయవద్దని, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దని, వాహనదారుల భద్రత, సజావుగా రాకపోకలకు సహకరించాలని వ్యాపారులకు, ప్రజలకు పోలీసులు సూచించారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి డ్రైవ్ లు కొనసాగుతాయని హెచ్చరించారు.



# కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి శంకుస్థాపనకు గడ్కరీకి ఆహ్వానం

## రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయండి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి వినతి





**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో పర్యాటకాభివృద్ధికి ఊతమిచ్చేలా కృష్ణా నదిపై నిర్మించనున్న ఐకానిక్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. రాష్ట్రానికి అవసరమైన కీలక రహదారులు, వంతెనలు, ఎలివేటెడ్ కారిడార్లు, రోప్‌వేలు సహా పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు.

**హైబ్రిడ్ బ్రిడ్జితో రెండు రాష్ట్రాల అనుసంధానం బలోపేతం...**

జాతీయ రహదారి 167కేపై కృష్ణా నదిపై నిర్మించనున్న హైబ్రిడ్ కేబుల్–స్టేయిడ్, సస్పెన్షన్ తరహా ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కోరగా.. కేంద్ర మంత్రి గడ్కరీ అంగీకారం తెలిపారు. ఈ వంతెన నిర్మాణంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య అంతర్రాష్ట్ర అనుసంధానం మెరుగుపడటంతోపాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి మధ్య 80 కి.మీ ప్రయాణ దూరం తగ్గి, సుమారు 3 గంటల ప్రయాణ సమయం తగ్గుతుందని వివరించారు.

**సోమశిల ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక శోభ....**

ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి, ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఈ వంతెన నిర్మాణం దోహదపడుతుందని, స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమశిల.. ఆధ్యాత్మిక, పర్యాటక హబ్ గా వృద్ధి చెంది, తెలంగాణలో ఒక మైలురాయిగా నిలవనుందని తెలిపారు. కృష్ణా నది, శ్రీశైలం జలాశయ బ్యాక్‌వాటర్స్, నల్లమల అటవీ ప్రాంతం మధ్య ఉన్న సోమశిల.. ప్రకృతి పర్యాటకానికి విశేష అవకాశాలున్న ప్రాంతం. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడితే పర్యాటకుల రాక గణనీయంగా పెరుగుతుందని, బోటింగ్, పర్యాటకాన్ని ప్రోత్సహించడంతోపాటు స్థానికంగా హోటళ్లు, రవాణా, ఆతిథ్య రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మెరుగైన రహదారి అనుసంధానం కీలకం కానుందని మంత్రులు వివరించారు.

**జాతీయ రహదారిగా మార్చండి....**

రాష్ట్రంలో సుమారు 225 కి.మీ. మేర ప్రతిపాదించిన రహదారి మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి అభివృద్ధి చేయాలని మంత్రులు కోరారు. పుల్లూరు (ఎన్‌హెచ్–44) నుంచి ఆలంపూర్– జటప్రోలు– పెంట్లవెల్లి – కొల్లాపూర్– లింగాల– అచ్చంపేట– డిండి (ఎన్‌హెచ్–765) – దేవరకొండ (ఎన్‌హెచ్–167) – మల్లేపల్లి మీదుగా నల్గొండ (ఎన్‌హెచ్–565) వరకు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేయగా.. నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. ఈ రహదారి అభివృద్ధితో ఇప్పటికే ఉన్న జాతీయ రహదారులతో అనుసంధానం మెరుగుపడటంతోపాటు ప్రయాణ సమయం, రవాణా వ్యయాలు తగ్గుతాయని వారు వివరించారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వాణిజ్య కార్యకలాపాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్య సేవలను సులభతరం కావడంతోపాటు పర్యాటక ప్రాంతాలకు రాకపోకలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్‌కు కొత్త డీపీఆర్....**

హైదరాబాద్––శ్రీశైలం చీఎ–765పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి చేసిన విజ్ఞప్తిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొత్త ఞూ= సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గడ్కరీని కలిసిన వారిలో ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ (వీశీ=ుఎ) అధికారులు, రాష్ట్ర అధికారులు ఉన్నారు.



## నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం: ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వంగూరు):** గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. వంగూరు మండలం మాచనేనిపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, లయన్స్ క్లబ్ జిల్లెల్లగూడ గీతాంజలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు సీజనల్ వ్యాధుల నివారణకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం గొప్ప సేవ అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 350 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ పీఆర్వో పాషా తెలిపారు. వైద్య బృందంలో డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ రూపేశ్వర్ రెడ్డి, డాక్టర్ మురళీధర్ పోలా, డాక్టర్ ఈ. కృష్ణ పాల్గొన్నారు. కల్వకుర్తి ఎస్వీఎస్ డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. వెంకటేష్ ఆధ్వర్యంలో పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఏరియా కోఆర్డినేటర్, మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్ రెడ్డి, రీజియన్ జోన్ చైర్మన్, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఎం. చంద్రశేఖర్, జూలూరి లింగయ్య, జూలూరి రమేష్, బండేలా రామచంద్రారెడ్డి, గుజ్జరి నరసింహ, పసుల వెంకట్ రెడ్డి, బి. లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, మెగా హెల్త్ క్యాంప్ చైర్మన్ లయన్ రామ్మోహన్ రావు, గీతాంజలి లయన్ సభ్యులు, లయన్ హరీష్ రెడ్డి, రాజేందర్ యాదవ్, జంగారెడ్డి, పీఆర్వో పాషా తదితరులు పాల్గొన్నారు.

## మూసీకి కొత్త రూపు.. తొలి దశలో 21 కి.మీ. టెండర్ల ప్రక్రియ ప్రారంభం

### మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ఏడీబీ నుంచి ఆమోదం

### రెండు ప్యాకేజీల్లో రూ.7,345 కోట్ల అంచనాతో పనులు

### టెండర్ల దాఖలుకు నవంబర్ 26 తుది గడువు

### నది ప్రక్షాళన, సుందరీకరణతో పాటు ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం



హైదరాబాద్ నగరాన్ని సుందరంగా మార్చే మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు కీలక దశకు చేరుకుంది. ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నుంచి అనుమతులు రావడంతో, తొలి దశ పనులకు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) టెండర్లను ఆహ్వానించింది. మొత్తం 21 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులను రెండు ప్యాకేజీల కింద చేపట్టనున్నారు.ఎంఆర్‌డీసీఎల్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, అక్టోబరు 15 నుంచి టెండర్ పత్రాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. టెండర్లు దాఖలు చేయడానికి నవంబర్ 26ని చివరి తేదీగా నిర్ణయించారు. ఈ నెలాఖరు నాటికి అర్హత కలిగిన సంస్థను ఎంపిక చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు.మొదటి దశ పనుల కోసం రూ.7,345 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇందులో భాగంగా, జోన్–1ఏ కింద హిమాయత్‌సాగర్ నుంచి బాపుఘాట్ వరకు ఈసా నదిపై 9.8 కి.మీ., జోన్–1బీ కింద గండిపేట నుంచి బాపుఘాట్ వరకు మూసీపై 11.2 కి.మీ. మేర అభివృద్ధి పనులు చేపడతారు. నది ప్రక్షాళన, వరద నివారణకు రిటైనింగ్ గోడల నిర్మాణం, సుందరీకరణ, రోడ్లు, బ్రిడ్జిలు, రబ్బర్ డ్యామ్‌లు నిర్మిస్తారు. ఔటర్ రింగ్ రోడ్‌పై ఒక ఐకానిక్ కేబుల్ స్టేడ్ బ్రిడ్జి నిర్మాణం కూడా ఈ ప్రాజెక్టులో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.మొత్తం 55 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4,500 కోట్ల వరకు రుణం అందించనుండగా, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. డిసెంబర్ 2027 నాటికి తొలి దశ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం రాజేంద్రనగర్ పరిధిలో భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుండగా, పరిహారంపై కొందరు స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే పనులు వేగవంతం కానున్నాయి.

# సాయిరాం కాలనీ వాసుల 30 ఏళ్ల కల సాకారం

### హెచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### సర్పంచ్ బిక్షపతి ఆధ్వర్యంలో పనులు వేగవంతం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలోని సాయిరాం కాలనీలో హెచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ బిక్షపతి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దల సహకారంతో పనులను వేగవంతం చేశారు. సాయిరాం కాలనీలో రోడ్డు సదుపాయం లేక కాలనీవాసులు గత 30 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఈ రోడ్డు నిర్మాణంతో పరిష్కారం లభించనుంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ చిరకాల వాంఛ నెరవేరుస్తున్న సర్పంచ్ బిక్షపతి, పాలకమండలి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బిక్షపతి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు మల్లు రవి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. సాయిరాం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానికులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు.గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సహకారంతో పనులను త్వరితగతిన పూర్తి చేసి, త్వరలోనే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా రోడ్డును ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ బిక్షపతి వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు, పార్లమెంటు సభ్యులకు సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు చందోజీ, వార్డు సభ్యులు దేవరకొండ మల్లయ్య, విజయ్, పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, క్యామ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున కన్‌స్ట్రక్షన్ వ్యవస్థాపకుడు ఏవీఎస్ రాజు కన్నుమూత

### ఎన్‌సీసీ గ్రూప్ చైర్మన్ ఏవీఎస్ రాజు అస్తమయం

### హైదరాబాద్‌లో 89 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచిన రాజు

### 1990లో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ స్థాపించిన ఏవీఎస్ రాజు

### 2010లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం

ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్‌సీసీ (నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ) గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు (ఏవీఎస్ రాజు) కన్నుమూశారు. ఆయన వయసు 89 ఏళ్లు. గత కొంతకాలంగా వయోసంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంతర్వేదిలో జన్మించిన ఏవీఎస్ రాజు, 1990లో హైదరాబాద్ కేంద్రంగా నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీని స్థాపించారు. తన అవిశ్రాంత కృషితో ఆ సంస్థను దేశంలోని అగ్రగామి మౌలిక సదుపాయాల నిర్మాణ సంస్థలలో ఒకటిగా తీర్చిదిద్దారు. పారిశ్రామిక, నిర్మాణ రంగాలకు ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా, 2010లో భారత ప్రభుత్వం ఆయన్ను ప్రతిష్ఠాత్మక ‘పద్మశ్రీ’ పురస్కారంతో సత్కరించింది. ఏవీఎస్ రాజు మృతి పట్ల పారిశ్రామిక వర్గాల్లో విషాదం నెలకొంది. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తూ, శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.





నిపుణులు ఏమంటున్నారు..?
థైరాయిడ్ సమస్యలతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమైనవారు ఆపరేషన్ గురించి ఆందోళన చెందుతుంటారు. ముఖ్యంగా మెడపై మచ్చలు ఏర్పడడం, నొప్పి, కోలుకోవడానికి పట్టే సమయం వంటి అంశాలు వారిని భయపెడుతుంటాయి. అయితే వైద్య సాంకేతికతలో వచ్చిన పురోగతితో థైరాయిడ్ శస్త్రచికిత్సలు మరింత కచ్చితత్వంతో నిర్వహించే అవకాశాలు

# థైరాయిడ్ సమస్య ఉన్నవారికి రోబోటిక్ శస్త్ర చికిత్స ఉపయోగకరమేనా..

పెరిగాయి.

థైరాయిడ్ సమస్య ఉన్నవారికి రోబోటిక్ శస్త్ర చికిత్స ఉపయోగకరమేనా.. నిపుణులు ఏమంటున్నారు..?

థైరాయిడ్ సమస్యలతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమైనవారు ఆపరేషన్ గురించి ఆందోళన చెందుతుంటారు. ముఖ్యంగా మెడపై మచ్చలు ఏర్పడడం, నొప్పి, కోలుకోవడానికి పట్టే సమయం వంటి అంశాలు వారిని భయపెడుతుంటాయి. అయితే వైద్య సాంకేతికతలో వచ్చిన పురోగతితో థైరాయిడ్ శస్త్రచికిత్సలు మరింత కచ్చితత్వంతో నిర్వహించే అవకాశాలు పెరిగాయి. సంప్రదాయ శస్త్రచికిత్సల్లో మెడ భాగంలో కోత పెట్టాల్సి ఉంటుంది. రోబోటిక్ థైరాయిడ్ శస్త్రచికిత్సల్లో మాత్రం ఎంపిక చేసిన రోగులకు చంక లేదా ఛాతీ ప్రాంతం నుంచి కోత పెట్టి థైరాయిడ్ గ్రంథిలో కొంత భాగాన్ని లేదా మొత్తం గ్రంథిని తొలగించవచ్చు. దీంతో మెడపై కనిపించే మచ్చను నివారించే అవకాశం ఉంటుంది. అయితే ఈ విధానంలో రోబోట్ స్వతంత్రంగా శస్త్రచికిత్స చేయదు. వైద్యులే రోబోటిక్ పరికరాలను నియంత్రిస్తూ ఆపరేషన్ నిర్వహిస్తారు.

**అందుబాటులో అధునాతన సాంకేతికత..**

రోబోటిక్ శస్త్రచికిత్సలో ప్రధాన ప్రయోజనం మచ్చలు కనిపించకుండా ఉండడమే కాదు. ఈ విధానంలో శస్త్రచికిత్స చేసే ప్రాంతాన్ని పెద్దదిగా, త్రిమితీయ రూపంలో స్పష్టంగా చూడగలిగే సాంకేతికత అందుబాటులో ఉంటుంది. అలాగే పరికరాలను మరింత కచ్చితంగా కదిలించేందుకు వీలవుతుంది. థైరాయిడ్ గ్రంథికి సమీపంలో ఉండే స్వరపేటికకు సంబంధించిన నాడులు, పారాథైరాయిడ్ గ్రంథులు వంటి సున్నితమైన భాగాలను గుర్తించి వాటికి నష్టం కలగకుండా జాగ్రత్తగా శస్త్రచికిత్స చేసేందుకు ఈ సాంకేతికత తోడ్పడుతుంది. థైరాయిడ్ ఆపరేషన్ తర్వాత కొందరిలో గొంతు మారడం లేదా స్వరంలో మార్పులు రావడం వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంది. రోబోటిక్ విధానంలో మెరుగైన దృశ్య స్పష్టత వల్ల నరాలను గుర్తించి కాపాడేందుకు సహాయపడుతుంది. అయితే ఏ శస్త్రచికిత్సలోనూ సమస్యలు వచ్చే అవకాశాన్ని పూర్తిగా తొలగించలేమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**అందరికీ అనుకూలమేనా..**

థైరాయిడ్ సమస్య ఉన్న ప్రతి ఒక్కరికీ రోబోటిక్ శస్త్రచికిత్స అనుకూలం కాదు. కొన్ని రకాల థైరాయిడ్ గడ్డలు, ప్రారంభ దశలో ఉన్న ఎంపిక చేసిన క్యాన్సర్లు, నిరపాయకరమైన థైరాయిడ్ గ్రంథి విస్తరణ ఉన్నవారికి వైద్య పరీక్షల అనంతరం ఈ విధానాన్ని పరిశీలించవచ్చు. గడ్డ పరిమాణం, అది ఉన్న ప్రదేశం, వ్యాధి తీవ్రత, రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా ఏ శస్త్రచికిత్స అనుకూలమో నిర్ణయిస్తారు. చాలా పెద్ద గాయిటర్, చుట్టుపక్కల కణజాలాలకు వ్యాపించిన ముదిరిన క్యాన్సర్ లేదా సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి సంప్రదాయ శస్త్రచికిత్స మెరుగైన ఎంపిక అవుతుంది. అందువల్ల కొత్త సాంకేతికత అందుబాటులో ఉందని అందరికీ అదే చేయాలని భావించకూడదు.

## శీతాకాలంలో వీరికి శ్వాసకోశ సమస్యల ముప్పు ఎక్కువ.. టీకా తీసుకోవాలంటున్న వైద్యులు..

అక్టోబర్ నెల వచ్చిందంటే శీతాకాలంలో వ్యాపించే ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. ఈ వ్యాధుల నుంచి తీవ్రమైన అనారోగ్య ముప్పును తగ్గించుకోవడానికి టీకాలు తీసుకోవడం ముఖ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, ఉబ్బసం, మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఫ్లూ సోకితే సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆరు నెలల వయసు నుంచి ఫ్లూ టీకా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే టీకా తీసుకున్నంత మాత్రాన వ్యాధి పూర్తిగా రాకుండా ఉంటుందని హామీ లేదు. కానీ ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు, తీవ్రమైన అనారోగ్యం, మరణ ముప్పును తగ్గించడంలో ఇవి సహాయపడతాయి.

**కోవిడ్ టీకాలు కూడా ముఖ్యమే..**

ఫ్లూ టీకాలతోపాటు కోవిడ్ టీకాలపై కూడా వైద్య నిపుణులు దృష్టి సారించాలని చెబుతున్నారు. గతంలో మాదిరిగా అందరికీ ఒకే విధమైన సిఫార్సులు లేకపోయినా, వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి కోవిడ్ టీకా ముఖ్యమని వైద్య సంఘాలు పేర్కొంటున్నాయి. కొన్ని వైద్య సంఘాలు పెద్దలందరూ టీకా తీసుకోవాలని సూచిస్తున్నాయి. పిల్లల్లో ఆరు నెలల నుంచి రెండేళ్లలోపు వారికి, అలాగే అధిక ముప్పు ఉన్న కాస్త వయస్సు పైబడిన పిల్లలకు టీకా ఇవ్వాలని అమెరికా పీడియాట్రిక్స్ నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. గర్భిణులు కూడా వైద్యుల సలహాతో టీకా తీసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ సమయంలో కోవిడ్ టీకా తీసుకోవడం వల్ల గర్భస్రావం లేదా ఇతర సమస్యలు పెరుగుతాయని ఆధారాలు లేవని వారు పేర్కొంటున్నారు. ఫ్లూ, కోవిడ్ టీకాలు తీసుకున్న తర్వాత సాధారణంగా ఇంజెక్షన్ ఇచ్చిన చోట నొప్పి, అలసట, తలనొప్పి, కండరాల నొప్పులు, స్వల్ప జ్వరం వంటి దుష్ప్రభావాలు కనిపించే అవకాశం ఉంటుంది. ఇవి సాధారణంగా తాత్కాలికంగానే ఉంటాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎంఆర్ఎన్ఏ సాంకేతికతతో తయారైన మోడెర్నా ఫ్లూ టీకా ఎంఫ్లూసివాను 50 ఏళ్లు పైబడినవారికి వినియోగించేందుకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ అనుమతించింది.

## పీసీఓఎస్ వంటి సమస్యలు ఉన్న మహిళలు చేయాల్సిన వ్యాయామాలు ఇవే..

పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్), హార్మోన్ల అసమతుల్యత, జీవక్రియ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న మహిళలు తమ దినచర్యలో బరువులతో చేసే వ్యాయామాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కేవలం నడక, పరుగు వంటి కార్డియో వ్యాయామా లకే పరిమితం కాకుండా కండరాల బలాన్ని పెంచే వ్యాయామాలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని చెబుతున్నారు. శరీరంలో కండరాల పరిమాణం పెరిగితే రక్తంలోని గ్లూకోజ్‌ను శక్తిగా ఉపయోగించుకునే సామర్థ్యం మెరుగుపడు తుంది. దీనివల్ల ఇన్సులిన్ సున్నితత్వం పెరిగి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడం సులభమవుతుంది.



**కండరాల బలం కోసం..**

కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడమే కాకుండా శరీరంలో వాపును తగ్గించడంలోనూ సహాయపడ తాయని నిపుణులు వివరిస్తున్నారు. ఇన్సులిన్‌ను శరీరం సమర్థంగా ఉపయోగించు కోగలిగినప్పుడు గ్లూకోజ్ వినియోగం మెరుగుపడుతుంది. దీనివల్ల జీవక్రియ ఆరోగ్యానికి ప్రయోజనం కలుగుతుంది. అలాగే పేగుల ఆరోగ్యం, వాటిలో ఉండే సూక్ష్మజీవుల సమతుల్యత మెరుగుపడడానికి కూడా వ్యాయామం తోడ్పడుతుందని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. ఈ మార్పులు హార్మోన్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ ఉపయోగపడతాయని తెలిపారు.

**ఆందోళన వద్దు..**

బరువులతో వ్యాయామాలు చేస్తే శరీరం స్థూలంగా మారుతుందని, కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయిలు పెరుగుతాయని కొందరు మహిళలు ఆందోళన చెందుతుంటారు. అయితే బరువులతో వ్యాయామం చేసినంత మాత్రాన ప్రతి ఒక్కరిలోనూ ఈ మార్పులు తప్పనిసరిగా సంభవించవని నిపుణులు చెబుతున్నారు. పీసీఓఎస్‌తో బాధపడుతున్న మహిళలు కూడా తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా కండరాల బలాన్ని పెంచే వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం గురించి ఆలోచించాలని సూచిస్తున్నారు. వ్యాయామం ప్రారంభించే ముందు అవసరమైతే వైద్యులు లేదా నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

**ఆహారపు అలవాట్లూ ముఖ్యమే..**

వ్యాయామంతోపాటు ఆహారపు అలవాట్లపైనా దృష్టి పెట్టాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గుడ్లు, పప్పుధాన్యాలు, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే పదార్థాలతోపాటు కూరగాయలు, పీచు పదార్థాలు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఇవి కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కొనసాగించడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగడం, తగ్గడం వంటి మార్పులను నియంత్రించడంలో తోడ్పడతాయి. కార్డియో వ్యాయామాలు, కండరాల బలాన్ని పెంచే వ్యాయామాలు, సమతుల ఆహారాన్ని కలిపి పాటించడం ద్వారా పీసీఓఎస్, హార్మోన్ల అసమతుల్యత, జీవక్రియ సమస్యల నిర్వహణకు సహాయపడతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

## క్యాన్సర్ నివారణ అంటే పొగ తాగడం, మద్యం మానేయడం కాదు..



క్యాన్సర్ నివారణ అంటే పొగతాగడం మానేయడం, మద్యపానానికి దూరంగా ఉండడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, శారీరకంగా చురుకుగా ఉండడం మాత్రమే కాదు. కొన్ని రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్‌ఫెక్షన్లు కూడా క్యాన్సర్ ముప్పును పెంచుతాయని తాజా విశ్లేషణ వెల్లడించింది. ది లాన్సెట్ ఆంకాలజీలో ప్రచురితమైన విశ్లేషణ ప్రకారం.. 2024లో ప్రపంచవ్యాప్తంగా నమోదైన కొత్త క్యాన్సర్ కేసుల్లో సుమారు 23 లక్షల కేసులు ఇన్‌ఫెక్షన్లతో సంబంధం కలిగి ఉన్నాయి. అంటే ప్రతి ఎనిమిది క్యాన్సర్ కేసుల్లో ఒకటి ఇన్‌ఫెక్షన్లతో ముడిపడి ఉన్నట్లు అంచనా. భారత్‌లోనూ వైరస్‌లు, బ్యాక్టీరియా సంబంధిత ఇన్‌ఫెక్షన్ల కారణంగా సుమారు 1.9 లక్షల క్యాన్సర్ కేసులు నమోదైనట్లు ఈ విశ్లేషణ పేర్కొంది. అయితే ఇన్‌ఫెక్షన్ సోకిన ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ వస్తుందని దీని అర్థం కాదు.

**ఇన్ఫెక్షన్లు దీర్ఘకాలం ఉంటే..**

కొన్ని ఇన్‌ఫెక్షన్లు శరీరంలో దీర్ఘకాలం కొనసాగితే కణాలు, కణజాలాల్లో పదేపదే వాపు ఏర్పడటం, దెబ్బతినడం వంటి మార్పులు సంభవిస్తాయి. కాలక్రమేణా ఇవి కణాల్లో అసాధారణ మార్పులకు దారితీసి క్యాన్సర్ ముప్పును పెంచే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ), హెలికోబాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) బ్యాక్టీరియా, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వైరస్‌లు, ఎప్‌స్టీన్ బార్ వైరస్ వంటి ఐదు రకాల ఇన్‌ఫెక్షన్లు ప్రపంచవ్యాప్తంగా ఇన్‌ఫెక్షన్లతో సంబంధం ఉన్న క్యాన్సర్ కేసుల్లో అధిక భాగానికి కారణమవుతున్నాయి. ఇన్‌ఫెక్షన్ రకం, అది శరీరంలో ఎంతకాలం కొనసాగుతోంది, రోగనిరోధక వ్యవస్థ పనితీరు, జీవనశైలి, జన్యుపరమైన అంశాలను బట్టి క్యాన్సర్ ముప్పు మారుతుందని నిపుణులు వివరిస్తున్నారు.

**హెచ్‌పీవీ ఇన్‌ఫెక్షన్‌తో..**

హెచ్‌పీవీ ఇన్‌ఫెక్షన్ దీర్ఘకాలం కొనసాగితే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాగే మలద్వారం, పురుషాంగం, యోని, బాహ్య జననేంద్రియాలు, గొంతు ప్రాంతాల్లో వచ్చే కొన్ని క్యాన్సర్లతోనూ ఈ వైరస్‌కు సంబంధం ఉంటుంది. హెచ్‌పీవీ టీకా తీసుకోవడం, గర్భాశయ ముఖద్వార పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ తరహా క్యాన్సర్ల ముప్పును తగ్గించుకోవచ్చు. మరోవైపు, హెచ్ పైలోరి బ్యాక్టీరియా జీర్ణాశయంలోని లోపలి పొరలో దీర్ఘకాలిక వాపును కలిగించి జీర్ణాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా ఈ బ్యాక్టీరియాతో సంబంధం ఉన్న క్యాన్సర్ కేసులు సుమారు 7.6 లక్షలుగా నమోదైనట్లు విశ్లేషణ అంచనా వేసింది. అలాగే హెపటైటిస్ బి, సి వైరస్‌ల వల్ల కాలేయం దీర్ఘకాలం దెబ్బతిని కాలేయ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరుగుతుంది. హెపటైటిస్ బికి టీకా అందుబాటులో ఉండగా, హెపటైటిస్ సికి టీకా లేదు. అయితే సమర్థవంతమైన యాంటీవైరల్ మందులతో హెపటైటిస్ సి ఇన్‌ఫెక్షన్‌ను చాలావరకు పూర్తిగా నయం చేయవచ్చు.

**క్యాన్సర్ ముప్పు తగ్గాలంటే..**

కొన్ని ఇన్‌ఫెక్షన్లను నివారించడం, ముందుగానే గుర్తించడం, సరైన చికిత్స తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు. ఇందుకోసం హెచ్‌పీవీ, హెపటైటిస్ బి టీకాలను వైద్యుల సూచనల మేరకు తీసుకోవాలి. హెపటైటిస్ వంటి ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉన్నవారు అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. సూదులను సురక్షితంగా ఉపయోగించడం, రక్తమార్పిడి సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించడం, లైంగిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కొన్ని ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తిని అడ్డుకోవచ్చు. హెచ్ పైలోరి వంటి ఇన్‌ఫెక్షన్లను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలి. వీటితో పాటు పొగాకు వాడకానికి దూరంగా ఉండడం, మద్యపానాన్ని పరిమితం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం కూడా క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.

## ఉదయం అల్పాహారంలో ఇవి తింటున్నారా? రోజంతా నీరసం వస్తుంది..!



కొన్ని రోజుల్లో ఎంతో ఉత్సాహంగా అనిపిస్తే.. మరికొన్ని రోజుల్లో అలసట, నీరసం వెంటాడుతుంటాయి. ఏ పని చేయాలన్నా ఆసక్తి ఉండదు. ఇలా ఎందుకు జరుగుతుందో చాలాసార్లు అర్థం కాదు. దీనికి వాతావరణాన్ని కారణంగా కొందరు భావిస్తారు. అయితే ఉదయం మనం తీసుకునే అల్పాహారం మన జీవక్రియపై ప్రభావం చూపుతుందని పోషకాహార నిపుణురాలు అంజలి ముఖర్జీ చెబుతున్నారు. పాన్‌కేక్‌లు, పాలతో తృణధాన్యాలు, ఇడ్లీ, దోశ, ఉప్మా, పోహా లేదా పండ్ల రసం వంటి అల్పాహారం రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయని ఆమె వివరించారు. ఇలాంటి అల్పాహారం తీసుకున్నప్పుడు రక్తంలో చక్కెర పెరిగి, ఆ తర్వాత ఒక్కసారిగా పడిపోతుందని ఆమె తెలిపారు. ఇలాంటి అల్పాహారం తిన్న వెంటనే కొంతసేపు కడుపు నిండినట్లు అనిపించినప్పటికీ, త్వరగానే మళ్లీ ఆకలి వేస్తుందని చెప్పారు. ఉదయం అల్పాహారంలో ఎక్కువ ప్రొటీన్ తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుందని, ఆహారంపై వచ్చే కోరికలను నియంత్రించడంలో సహాయపడుతుందని ఆమె సూచించారు. అల్పాహారంలో గుడ్డు భుర్జీ, టోఫు భుర్జీ, పనీర్ భుర్జీ, శనగపిండి చీలా వంటి సులభమైన ఆహారాలను ఆమె సూచించారు. ప్రొటీన్ అధికంగా ఉండే అల్పాహారం కండర ద్రవ్యరాశిని కాపాడుకోవడంలో, ఆహారంపై వచ్చే కోరికలను నియంత్రించడంలో, జీవక్రియకు మద్దతు ఇవ్వడంలో సహాయపడుతుందని ఆమె పేర్కొన్నారు. రోజును ప్రొటీన్‌తో ప్రారంభించాలని, జీవక్రియ అందుకు కృతజ్ఞతలు చెబుతుందని ఆమె అన్నారు. అంతకుముందు ఇచ్చిన వివరణల్లోనూ రోజంతా ఉండే అలసటను తగ్గించుకోవడానికి రోజువారీ ఆహారం, జీవనశైలిలో కొన్ని సులభమైన మార్పులు చేసుకోవాలని అంజలి ముఖర్జీ సూచించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.